18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 21 ఏప్రిల్ 2025 | పేజీలు 11

## ఆంధ్రాలో టీచర్లు కర్ణాటకలో
# పేకాట రాయుళ్లు ?

**ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే అసాంఘిక కార్యక్రమాలు పాల్గొంటున్న వైనం...**

హిందూపురం మేజర్ న్యూస్ :

శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలం ఆరు మాకుల పల్లి, గాఁడ్రాళ పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు కర్ణాటక బాగేపల్లి ఓ లాడ్జిలో పేకాట ఆడుతూ బాగేపల్లి పోలీసులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది .అయితే ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనడం పై విద్యాశాఖలో సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.పిల్లలకు చదువు నేర్పాల్సిన ఉపాధ్యాయులు పేకాట రాయుళ్లు గా పట్టుబడడం ఏమిటని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారం కొన్ని రోజులుగా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులకు తెలిసినా కూడా పట్టించు కోకపోవడం శోచనీయం.ఇదంతా గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఉపాధ్యాయులు విచ్చలవిడిగా పేకాట ఆడుతూ ఎంజాయ్ చేశారన్న దానికి నిదర్శనం చిలమత్తూరు మండలానికి చెందిన ఓ వైసిపి నాయకుని జన్మదిన వేడుకలు

మిగతా 3లో

# భూ బకాసురులు..

## 22ఎ లోని స్థలాల ఆక్రమణకు బరితెగింపు

**ఫోర్జరీ సంతకాలతో కోట్లు విలువైన భూములు అన్యాక్రాంతం**

**వెలుగులోకి కోట్లు విలువైన భూ అక్రమణలు**


**చర్యలకు వేనకాడుతున్న ఆధికారులు**

**మిగులు భూములు కాజేసుందుకు యత్నం**




గుత్తి, మేజర్ న్యూస్ :

పట్టణానికి కూతవేటు దూరంలో జాతీయ రహదారి ఉండటంతో భూముల విలువలు కోట్లు పలుకుతోంది. దాంతో భూబకాసురులు రియల్ రాబందులకు విలువైన ప్రభుత్వ స్థలాలు మిగులు భూములు కనిపిస్తే చాలు వేంటనే రెవెన్యూ ఆధికారులు వద్ద గద్దల్లా వాలి పోయి సంబందిత రెవిన్యూ ఆధికారుల కుమ్మక్కై వాటి రికార్డులను గుట్టుచప్పుడు కాకుండా రికార్డుల తారుమారు చేస్తున్నారు.



అక్రమంగా ముస్లిం పెరిట రెవెన్యూ రికార్డులు ఎక్కించిన రెవెన్యూ అధికారులు

కొత్తపేట రెవెన్యూలో కబ్జాకు గురైనా 457-ఎ సర్వే నెంబర్

04



రాష్ట్రం బాగుపడాలంటే
## ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం

**వైభవంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు**


**పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన మంత్రి సవితమ్మ**

సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబం నుండి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువతకు, మహిళలకు, రైతులకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న విషయం తెలిసిన ఆర్థిక వేత్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవిత కొనియాడారు.

08

## లీజు దారులను
# ప్రోత్సహించవద్దు..!

**రోజురోజుకు పెరుగుతున్న ప్రైవేట్ బస్సుల సంఖ్య దృష్ట్యా వాటి యజమానులు తమకున్న విలువలను దిగజార్చుకుంటూ బస్సుల నిర్వహణ పట్ల ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం ఆయన తాడిపత్రి లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.**



## ప్రైవేట్ బస్సు యజమానుల తీరుపట్ల జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్

తాడిపత్రి, మేజర్ న్యూస్:

ఆదివారం ఉదయం 11 గంటలకు హైదరాబాదులో ప్రైవేటు బస్సు యజమానులు అందరూ సమావేశమయ్యారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ప్రైవేట్ బస్సుల యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రోజురోజుకు తమ విలువలను దిగజార్చుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. బస్సు ఓనర్లు అందరూ ఏకతాటి పైకి వచ్చి ఐకమత్యంగా ఉంటే లాభాలు కూడా సంతృప్తికరంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. అలాకాకుండా బస్సులను యజమానులే నడపకుండా లీజ్ కి ఇవ్వడం పద్ధతి కాదని అన్నారు. బస్సు లను లీజుకు ఇవ్వడం వల్ల పోటీ తత్వం పెరిగిపోయి ఇష్టానుసారంగా రేట్లు నిర్ణయించి తమకు తామే నష్టాలను కొని తెచ్చుకుంటున్నారని ఆయన హితవు పలికారు. బస్సులను లీజుకు పొందిన వారిని ముందుగా ప్రైవేట్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ నుంచి తొలగించాలని ఆయన డిమా ండ్ చేశారు. లీజుకు పొందిన ప్రైవేట్ బస్సులను అనంతపురం జిల్లాలో తిరగనివ్వనని ఆయన హెచ్చరించారు. కనీసం బస్సు స్పేర్ పార్ట్స్ తెలియని మీరు బస్సు ఓనర్ లా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకప్పుడు బస్సు ఓనర్ అంటే కొన్ని విలువలు ఉండేవని అవి నేడు అంతరించిపోయాయని అని బాధించారు. క్లీనర్ గా ఉన్న వ్యక్తి నేడు బస్సులు లీజుకు నడపడంతో ట్రావెల్ వ్యవస్థ పూర్తి భ్రష్ట పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే తాను కూడా అనంతపురం జిల్లాలో ప్రైవేట్ బస్సు ఓనర్లతో ఒక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

### ఆక్రమణలను తొలగించి ఆ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక
# బోర్డు ఏర్పాటు చేస్తాం



సూర్య కథనంకు స్పందన

**గొటుకూరు గ్రామంలో వంక పొరం భూమి ఆక్రమణ పై పూర్తి విచారణ జరిపిస్తాం**

**మండల ఇన్చార్జ్ తహశీసిల్దార్ మహబూబ్ బాషా**

కూడేరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గోటుకూరు గ్రామంలో సర్వే నెం. 64లో 1.88 ఎకరాల వంకఫోరం భూమి ఆక్రమణ పై ఈనెల 18న సూర్య దినపత్రికలో " కోట్ల రూపాయల విలువైన వంకఫోరం భూమి పై ఆక్రమణదారుల కన్ను" అని కథనం ప్రచురి తమైంది. ఈ కథనంపై కూడేరు మండల ఇన్చార్జి తహశీసిల్దార్ మహబూబ్ భాష స్పందిం చారు. గోటుకూరు గ్రామంలో సర్వే నెం. 64లో 1.84 వంక ఫోరం, రస్తా భూమి పై పూర్తి విచారణ జరిపి.. ఆ భూమిలో ఏవైనా మొక్కలు.. ఆక్రమణలు జరి గింటే కచ్చితంగా వాటిని తొలగించి.. ఆ భూమిలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఆ 1.84 ఎకరా భూమి రెవిన్యూ రికార్డుల్లో వంక ఫోరం, రస్తా భూమిగా ఉందని, ఎవరికి ఎలాంటి సాగు పర్మిషన్లు, అనుమతులు లేవని, ఎవరైనా ఈ స్థలంను ఆక్రమి స్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఇంచార్జ్ తహశీసిల్దార్ మహబూబ్ బాషా తెలియజేశారు.



## ఘనంగా తెదేపా అధినేత జన్మదిన వేడుకలు

### హీరేహాళ్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు చీరలు, పండ్లు పంపిణీ చేసిన తెదేపా నాయకులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : తెదేపా జాతీయ అధ్యక్షులు, పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సందర్భంగా ఆదివారం మండలంలో తెదేపా సీనియర్ నాయకుడు మాకాశి వెంకటేష్ లు ఆధ్వర్యంలో ఘనంగా బర్త్డే వేడుకలు నిర్వహించారు. హీరేహాళ్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, గర్భిణీలకు చీరలు 25 మందికి పంపిణీ చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం కేక్ కోసి జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బిబిఆర్, నాగరాజు, మా కాశి బసవరాజ్, మా కాశి నల్లయ్య, మీసేవ మారన్న, డీలర్ దేవా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారి వృద్ధాశ్రమంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక మాజీ సర్పంచ్ వన్నూరు స్వామి మరియు మండల మాజీ ఎంపీపీ లింగమ్మ కుమారుడు బెలుగుప్ప తెలుగు యూత్ అధ్యక్షుడు విజయ్ కుమార్ బళ్లారి గాంధీనగర్ లోని సూర్య వృద్ధాశ్రమంలో 35మంది వృద్ధులు, వికలాంగులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఉండాలని దీవించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

### - బీజేపీ మండల కార్యదర్శి తిప్పేస్వామి




కనేకల్లు, మేజర్ న్యూస్ : బిజెపి పార్టీ బలోపేతానికి కనేకల్ మండలంలో నిరంతర కృషి చేస్తామని బిజెపి పార్టీ మండల కార్యదర్శి కురువతే స్వామి అన్నారు. జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, మాజీ జిల్లా అధ్యక్షుడు సంధి రెడ్డి శ్రీనివాసులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక వసుంధర దేవి, రాయదుర్గం అసెంబ్లీ కన్వీనర్ కే హీరోజీరావు, కణేకల్ మండలం అధ్యక్షులు కురుబ తిప్పేస్వామి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం నందు కనేకల్ మండలము బ్రహ్మసముద్రం గ్రామ నివాసి అయిన కురుబ నాగరాజు మరియు ఇతని కుమారుడు కురుబ పోతిరెడ్డి మరియు బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామనివాసి అయిన కె పెద్ద హనుమంతప్ప వీరిని జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసి భారతీయ జనతా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారని మండల కార్యదర్శి తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కే మల్లయ్య చౌదరి, బీజేవైఎం డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ యు మేఘనాథ్ మరియు బీజేవైఎం మండల అధ్యక్షుడు కే తిప్పారెడ్డి, సీనియర్ నాయకులు మీసాల రవికుమార్, కే అరుణమ్మ, జి ఎర్రి స్వామి రెడ్డి, మాల్యం నాగరాజు గౌడు, బోయ పెన్నప్ప, పొన్నూరు స్వామి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో ఘనంగా ముఖ్యమంత్రి 75వ జన్మదిన వేడుకలు

### రాష్ట్రం గర్వించదగ్గ నాయకుడు చంద్రబాబు నాయుడు - మండల టిడిపి నాయకులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానిక ఎన్టీఆర్ విగ్రహం దగ్గర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, నిరంతర శ్రామికుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి అత్యంత ఉన్నతమైన ఆలోచనలతో అభివృద్ధి బాటలు వేసి రాష్ట్రంలో అట్టడుగున ఉన్న ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించి దేశంలోనే రాష్ట్రాన్ని అత్యంత ఉన్నత స్థాయికి తీసుకో వెళ్ళగలిగిన నాయకుడు, విజనరీ లీడర్, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, అలాంటి వ్యక్తి సారథ్యంలో మనమందరం పనిచేయడం మన అదృష్టమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీలు ఒక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని, ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధికి అనేక



రకాల నిధులు తెస్తున్నాడని, చెప్పిన హామీలలో భాగంగా డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షుడు పెద్ద తిప్పయ్య, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, మాజీ ఎంపీటీసీ కంచి రాముడు, అనిల్ కుమార్, శివ, రుద్రయ్య, కల్లప్ప, రామాంజనేయులు, ఈశ్వర, రామలింగ, సుంకన్న, పెన్నప్ప, పర్వతప్ప, బైనే నారాయణస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పేరు మీద ప్రత్యేక పూజలు చేయించిన టిడిపి నాయకులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి ఆలయం నందు కసాపురం కందుల ప్రసాద్ రెడ్డి, 25వ వార్డ్ ఇంచార్జి నందీశ్వర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురుబ సురేష్ చంద్రబాబు పేరు మీద ప్రత్యేకంగా ఆకు పూజ చేయించి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంశీ, సురేష్, చరణ్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జన్మదిన సందర్భంగా రోగులకు పాలు, బెడ్లు, పంపిణీ చేసిన తెదేపా నాయకులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా కణేకల్ క్రాస్ ఆర్ డి టి హాస్పిటల్లో బ్రెడ్ పండ్లు పంపిణీ చేసిన మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు, సొల్లాపురం శేషప్ప, రైస్ మిల్ చంద్ర, కిష్టా, నాగరాజు, మారుతి ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రములో స్థానిక బస్టాండ్ వద్ద ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ జన్మదిన వేడుకలు నిర్వహించామని టిడిపి మండల కన్వీనర్ బిడి చిన్న మారెయ్య, టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సర్పంచ్ లు, ఎంపిటీసి లు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువ నాయకులు, తదితరులు భారీ ఎత్తున తరలి వచ్చి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు సంతోషంగా జరుపుకున్నారు.

## కిడ్నాప్‌కు గురైన 8ఏళ్ల పాపను తల్లితండ్రులకు అప్పగింత



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్ట్రం గదగ్ బిట్టగెరి కు చెందిన ఆలీ రియాజ్, కుబేరా ల కూతురు కిడ్నాప్ అయి నటువంటి రొకీయ అను అమ్మాయిని గుంతకల్లు రైల్వే స్టేషన్ లో రైల్వే పోలీసులు సిబ్బంది హంపి ట్రైన్ నెంబర్ 16591 నుండి గుంతకల్లు రైల్వే స్టేషన్లో రాత్రి విధులు నిర్వహిస్తున్న రైల్వే పోలీసులు 19/04/2025 రాత్రి 11:50 గంటలకు నిగా బెట్టి అమ్మాయిని గమనించి గుంతకల్లు రైల్వే స్టేషన్ లో దింపడం అయినది. మరియు 20/04 2025 తేదీ ఉదయాన్నే 05:20. గంటలకు బిట్టగెరి పోలీస్ స్టేషన్ గధగ్ ఎస్ఐ వారి సిబ్బందికి ఆ అమ్మాయిని అప్పగించడమైనదని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఆర్పి ఎస్సై మహేంద్ర, జీఆర్పి ఏఎస్ఐ బి వెంకటరమణ, ఆర్పిఎఫ్ ఏఎస్ఐ రవిశంకర్, ఆర్పిఎఫ్ ఏఎస్ఐ మురళి, జిఆర్పి పిసి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఆటో డ్రైవర్లకు ఇబ్బందులు గురిచేసే జిఓ.నెం 21, 31లను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. గుంతకల్లు బిటీ పక్కీరప్ప భవన్ నందు ఏఐటియుసి అనుబంధ ఆటో డ్రైవర్స్ యూనియన్ సమావేశం ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికి వదిలేశాయన్నారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. పోయిన ప్రభుత్వంలో ఇచ్చిన వాహనమిత్ర ను ఈ ప్రభుత్వం కూడా అమలుచేస్తూ ప్రతి ఆటో డ్రైవరుకి 15 వేలు వాహనమిత్ర అమలు చేయాలన్నారు. ఆటో డ్రైవర్లకు ఫైన్ల రూపంలో శాపంగా మారిన జిఓ.నెం 21, 31లను వెంటనే రద్దు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆటోలపై ఆర్టీఓ, పోలీసు దాడులు పెరిగాయన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు మాదిరిగా ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి మాట్లాడుతూ 105 సంవత్సరాలుగా చరిత్ర కలిగిన ఎఐటియుసి ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడంలో కార్మికులకు అండగా ఉంటుందన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై పోరాటం చేయడానికి కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేష్, ఎఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపి, మండల కార్యదర్శి రాము, పట్టణ సహాయ కార్యదర్శి గౌస్, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు శివా, దాసరి శ్రీనివాసులు, అంజి మొదలగువారు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, అధ్యక్షుడు అంజి ఉపా అధ్యక్షుడు వి సూర్యనారాయణ, కార్యదర్శి ఎస్ శివశంకర్, సహాయ కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి చెన్నకేశవులతో పాటు 10మంది సమితి సభ్యులుగా ఏకగ్రీవకంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఆంధ్రాలో టీచర్లు కర్ణాటకలో
# పేకాట రాయుళ్లు ?

▸▸ మొదటి పేజీ తరువాయి

సందర్భంగా కర్ణాటక బాగేపల్లి లో ఓ లార్జ్ లో మద్యం సేవించి పేకాట ఆడుతూ పట్టుబడిన ఈ ఇద్దరు ఉపాధ్యాయులపై కర్ణాటక బాగేపల్లి పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది.అయితే ఇదంతా ఒక ఎత్తైతే ఈ కేసులో విస్తూ పోయే వాస్తవాలు వెలుగు చూసాయి ఈ కేసు నుండి ఎలాగైనా తప్పించుకోవాలని ఉపాధ్యాయులు రకరకాల ప్రయత్నాలకు ఫలించినట్లు తెలుస్తుంది.గాండ్రాల్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న జగన్ మోహన్ అనే ఉపాధ్యాయుడు బాగేపల్లి పోలీసులకు పేకాట ఆడుతూ పట్టుపడితే పోలీసులకు అతని పేరు జగన్ మోహన్ రెడ్డి అని పేరు తప్పుడు అడ్రస్ తో నకిలీ ఆధార్ కార్డు సృష్టించి పోలీసులకు బురిడీ కొట్టించినట్లు తెలుస్తోంది.ఇదే మాదిరిగా మరో ఉపాధ్యాయుడు పేరును శంకర్ గా మార్చుకొని ఆధార్ కార్డులో తప్పుడు అడ్రస్‌ను సృష్టించి కర్ణాటక పోలీసులకు మాయ చేసినట్లు సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత ప్రభుత్వంలో గాడి తప్పిన ఇలాంటి ఉపాధ్యాయులపై కూటమి ప్రభుత్వంలో ఈ ఇద్దరు ఉపాధ్యాయులపై సంబంధిత విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

**ఉపాధ్యాయుల వివరణ..**

నా స్నేహితుడు వైసిపి నాయకుని జన్మదిన వేడుకల్లో బాగేపల్లి లో ఓ లాడ్జిలో మద్యం సేవించి పేకాట ఆడుతూ బాగేపల్లి పోలీసులకు పట్టు పడడం వాస్తవమేనని అయితే పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ లో మా పేర్లు లేదని సమాధానం ఇచ్చారు...

**ఎం ఈ ఓ.2 సల్మాన్ రాజ్ వివరణ..**

ఇద్దరు ఉపాధ్యాయులు కర్ణాటకలో పేకాటలో పట్టుబడిన విషయం మా దృష్టికి వచ్చింది .ఈ విషయాన్ని పై అధికారులకు సమాచారాన్ని అందించి ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం అన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. ఇద్దరు అక్కడికక్కడే మృతి





ఆర్టీసీ బస్సు స్కూటర్ ను వెనక వైపు నుండి ఢీకొంది. ఈ ప్రమాదంలో స్కూటర్ లో వెళుతున్న వెంకటేష్ నాయక్ ( 49 ) అనే వ్యక్తి, శాంతమ్మ ( 40 ) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందారు.

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో, ఇద్దరు అక్కడికక్కడ మృతి చెందిన సంఘటన ఉరవకొండ శివారు ప్రాంతంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వజ్రకరూరు మండలంలోని వెంకటాంపల్లి పెద్ద తండాకు చెందిన వెంకటేష్ నాయక్ స్కూటర్ లో ఉరవకొండ పట్టణానికి బయలుదేరాడు. ప్యాపిలి వద్దకు రాగానే, ప్యాపిలి బస్టాండ్ వద్ద ఉన్న ప్యాపిలి కొత్తకోట గ్రామానికి చెందిన శాంతమ్మ, వెంకటేష్ నాయక్ ను లిఫ్ట్ అడగడంతో, ఇద్దరు కలిసి స్కూటర్ లో ఉరవకొండ వైపు బయలుదేరారు. ఉరవకొండ శివారు ప్రాంతంలో ఉన్న, హంద్రీనీవా కాలువ వద్ద రాగానే, గుంతకల్లు నుండి ఉరవకొండకు వెళుతున్న ఉరవకొండ డిపోకు చెందిన సమాచారం అందుకున్న ఉరవకొండ అర్బన్ సీఐ మహానందిని, ఎస్సై జనార్దన్ నాయుడు లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉరి వేసుకొని యువరైతు చింతకుంట హరినాథ్ రెడ్డి మృతి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని చిన్నజలాల పురం గ్రామానికి చెందిన చింతకుంట ఆదిరెడ్డి, ఓబులమ్మ కుమారుడు చింతకుంట హరినాథ్ రెడ్డి(28) అనే యువ రైతు తమ పొలంలో ఉరివేసు కొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.హరినాథ్ రెడ్డి బిటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నం చేస్తూ ఇంటి వద్ద వుండి వ్యవసాయ పనులు చూసుకుంటూ ఉండేవాడు. కుటుంబ సభ్యులు గ్రామస్థుల వివరాల మేరకు శనివారం రాత్రి ఇంటి వద్ద నుండి తోటవద్ద పడుకోవడానికి వెళ్లి తెల్లవారు జామున చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలియజేశారు. విషయం తెలుసుకున్న వైసీపీ సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామ్ రెడ్డి చిన్నజలలపురం గ్రామానికి వెళ్లి హరినాథ్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.మల్లికార్జునరెడ్డి. శ్రీనివాసుల నాయక్,దుద్దకుంట భాస్కర్ రెడ్డి,కొప్పెర్ల రామకృష్ణారెడ్డిలు హరినాథ్ రెడ్డి భౌతికాయాన్ని సందర్శించి నివాళర్పించడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ఎఫ్ఎన్ఓ మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఉరవకొండ సమీపంలోని చాబాల రోడ్డులో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ప్రవల్లిక (30) అనే ఎఫ్ ఎన్ ఓ మృతి చెందింది. తన సోదరుడి వివాహ నిశ్చయ కార్యక్రమానికి తన భర్త మల్లికార్జున తో కలిసి ద్విచక్ర వాహనంలో బయలుదేరింది. ఉరవకొండ పట్టణం దాటిన తర్వాత ఎదురుగా వచ్చిన ఆటో వేగంగా ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త మల్లికార్జున తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె మృతి పట్ల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి తోటి ఉద్యోగులు ఆమెకు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## కల్యం లో భారీ వర్షం

### ఈదురు గాలులతో చర్చి సామాగ్రి కొట్టుకుపోయిన దుస్థితి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని కల్యం గ్రామంలో ఆదివారం కురిసిన వర్షానికి ఇదురు గాలులతో గ్రామాన్ని విక్రి బిక్కిరి చేసేసింది. ఆదివారం సాయంత్రం ఎరతెడుపు లేకుండా వర్షం కురవడంతో గ్రామానికి చెందిన చర్చి సామాగ్రి రోడ్డుకి కొట్టుకుపోవడం జరిగిందని తెదెపా సీనియర్ నాయకుడు తిప్పే స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో గ్రామంలో పలువురి సామాగ్రికి సంబంధించి నష్టపోయినట్లు ఆయన వివరించారు.

## గుమ్మేపల్లిలో డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా టిడిపి పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి,సర్పంచ్ డేగల లలితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసి, తెలుగు రాష్ట్రాలను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు నారా చంద్రబాబు జన్మదినం జనం జరిపే పర్వదినం సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి అధినేతకు శుభాకాంక్షలు తెలియజేశామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కురువ ఓబుళపతి,ఆదిరెడ్డి,లక్ష్మయ్య, శివయ్య,నరసింహుడు, ఓబులేసు,మల్లికార్జున, ప్రసాదు, తాండ వెంకటప్ప,వడ్డే రామాంజనేయులు డేగల కిరణ్ ,వడ్డే నల్లప్ప, డేగల హరీష్ ,పెద్ద పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మిత్రునికి ఆర్థిక చేయూత

### రూ.50,000లు సాయం అందించి ఆదుకున్న తోటి మిత్రులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994–1995 సంవత్సరం10వ తరగతి చదువుకున్న మిత్రులు, మృతి చెందిన తోటి మిత్రునికి ఆర్ హెచ్ సురేష్ కు ఆదివారం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మృతి చెందిన సురేష్ వృత్తిపరంగా అనంతపురంలో బిల్డింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు క్రిందకు పడి మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తోటి మిత్రులు ఆదివారం సురేష్ స్వగృహం కి వెళ్లి అతని చిత్రపటం పూలమాలవేసి నివాళులర్పించారు. సురేష్ తోటి మిత్రుడు సోమశేఖర్ తల్లి రిటైర్డ్ ఉపాధ్యాయురాలు (తరగతి ఉపాధ్యాయురాలు) అనంతమ్మ చేతుల మీదుగా, తోటి మిత్రుల ఆధ్వర్యంలో రూ.50000లు నగుదు మరియు 3000 రూపాయలు నిత్యవసరాలు సరుకులు భార్య ప్రశాంతి, కూతురు అమృత, లక్కీ కొడుకు విక్కీలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మిత్రులు నాగరాజు, అమర్నాథ్, మల్లికార్జున, శివ, రుద్ర, అనిల్ కుమార్, మహమ్మద్ రఫీ, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలను, సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి

### బిజెపి, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవనాయక్



విడపనకల్, మేజర్ న్యూస్ : అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులను శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర బిజెపి గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు కేశవనాయక్ ఆదివారం విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా కేశవ్ నాయక్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా లక్షలాది అంగన్ వాడి కార్యకర్తలకు, సహాయకులు ఉన్నారని ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు గర్భవతులకు బాలింతలకు కోసం ఐసీడీఎస్ ప్రాజెక్టు కింద అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసి రోజుకు ఆరు గంటలు పైబడి పని చేస్తున్నారని సంవత్సరాలు గడిచినా చాలిచాలని జీతాలతో జీవనం సాగిస్తున్నారని సూపర్వైజర్లు, ఏసిడిపిఓలు అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మానసిక ఒత్తిడి కి గురై అనారోగ్య పాలవుతున్నారన్నారు. మేమే జీతాలు ఇస్తామన్నట్టుగా వారి పనితీరు ఉన్నట్టుగా చెప్పుకుంటున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యకర్తలను మూడో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా, సహాయకులను నాలుగో తరగతి ఉద్యోగులుగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. గుర్తించి న్యాయం చేయాలని కోరారు.

## తిలక్ నగర్ లో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండల పరిధిలోని పులమతి గ్రామపంచాయతీ తిలక్ నగర్ లో తెలుగుదేశం నాయకులు మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు నాయకులు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు జై చంద్రబాబు జై తెలుగుదేశం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మారుతి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ వసంతానికి అడుగుపెట్టిన యువకుడిలా రాష్ట్ర అభివృద్ధిలో దూసుకుపోతున్నాడని ఆయనకు వారి కుటుంబానికి దేవుని ఆశీస్సులు సదా వుండి ఆరోగ్యాలతో జీవించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అశ్వర్థ నారాయణ ,రవీంద్ర కుమార్, మాజీ ఎంపీటీసీ నరసింహప్ప, సీనప్ప, ఇబ్రహీం, బాబావలి, నరసింహామూర్తి, మంజునాథ్, వెంకటేష్, ఫయాజ్, నాగభూషణ, ఖలీమ్, శామీర్, బాబా ఫరీద్, అంగడి అశ్వత్థప్ప, బి టి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## అనంతలో హీరోయిన్ సుమయ రెడ్డి సందడి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** డియర్ ఉమ సినిమా హీరోయిన్, నిర్మాత సుమయ రెడ్డి అనంతపురం నగరంలో సందడి చేశారు. డియర్ ఉమ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఆమె నగరంలోని గంగా గౌరి కాంప్లెక్స్ లో డియర్ ఉమ సినిమాను తిలకించారు. అనంతరం సుమయ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను పుట్టి పెరిగిన ఊర్లో..తన సినిమా ప్రమోషన్స్ కోసం రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సినిమా ఘనవిజయం సాధించిందని ఆమె పేర్కొన్నారు. నేటి సమాజంలో ఉచిత విద్యా వైద్యం అన్నది..ఒక నినాదంగా మారింది తప్పా.. ఆచరణలో మాత్రం పాలకులు ఆమడదూరంలో ఉన్నారని చెప్పారు. విద్యా వైద్యం ఉచితంగా ఎలా అందించవచ్చో అనే అంశాన్ని సినిమాలో చూపించామని సుమయ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సినిమా సిబ్బంది, థియేటర్ యాజమాన్యం పాల్గొన్నారు.

## అకాల వర్షానికి దెబ్బ తిన్న కాకర పంట

### లక్ష రూపాయలు నష్టం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బొంతల పల్లి గ్రామానికి చెందిన రైతు ఆనంద్ ఎకరా పొలంలో కాకర పంట సాగుచేశాడు. ఆదివారం కురిసిన అకాల వర్షానికి కాకర పంట మొత్తం నేలకొరిగిందని ఆవే దన వ్యక్తం చేశారు. ఈ కాకర పంట పెట్టడానికి అప్పు చేశానని వాటిని ఎలా తీర్చాలో తెలియడంలేదంటూ వాపోయారు. ప్రభుత్వం ఆదు కోవాలని రైతు కోరారు.

## ఘనంగా వాల్మీకి స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

### అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శన

**బహుమతులు అందజేసిన స్కూల్ కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి**





**కదిరి రూరల్ , మేజర్ న్యూస్:**

పట్టణంలోని మదనపల్లి రోడ్డు లోని నాగిరెడ్డిపల్లి వద్దనున్న శ్రీ వాల్మీకి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఆదివారం పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు పాఠశాల కరస్పాం డెంట్ అనిల్ కుమార్ రెడ్డిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది. పాఠశాల 1999 సంవత్సరంలో ప్రారంభమై ఈ విద్యా సంవత్సరానికి 25 వసంతాలు పూర్తి చేసుకున్న శు భ సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు. కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల లో చదివిన విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడినట్లు తెలిపారు. ఒక్క చదువు లోనే క్రీడల్లోను సైతం వాల్మీకి స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయికి వెళ్లారని తెలిపారు. అంతేకాకుండా 350 మంది విద్యార్థులతో మొదలైన పాఠశాల నేడు 3500 విద్యార్థులు చదువుతున్నారంటే అది ఏకైక పాఠశాల వాల్మీకి స్కూల్ అని గర్వంగా చెబుతున్నట్లు పేర్కొన్నారు. వాల్మీకి పాఠశాల దిగ్విజయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడానికి ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల తల్లిదం డ్రులు తమపై పెట్టిన నమ్మకమే నని వారి కి ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంస అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూ బకాసురులు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆధికారుల పూర్తి సహకారం అండదండలతో అక్రమార్కులకు అడ్డూఅదుపు లేకుండా బరితేగిస్తున్నారు. స్థలాల పత్రాలు ఉండవు వెబ్ ల్యాండ్ లో పేరుండదు ఎలాంటి ఆధారాలు లేకున్నా ఖాళీగా కనిపించే ప్రభుత్వ స్థలాల్లోకి బలవంతంగా చొరబడుతారు. రాత్రికి రాత్రే స్థలాలను చదును చేసి విక్రయాలు చేస్తున్న అధికారులు మాత్రం సంబదం లేనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. పట్టణం గ్రామీణా ప్రాంతాల్లో విలువైన స్థలం కనిపిస్తై చాలు ప్రభుత్వ స్థలమా లేదా ప్రవేటు స్థలమా అనే సంబంధం లేకుండా ఫోర్జరీ సంతకాలతో నకిలీ పత్రాలు సృష్టించి విలువైన ప్రభుత్వ స్థలాలను అక్రమించుకుంటున్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన ఆధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు పరిరక్షించే దిశగా ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఇదే అదునుగా తీసుకున్న అక్రమార్కులు ఇష్టారాజ్యంగా స్థలాలు కబ్జా చేస్తున్నట్లు సమాచారం.



చౌడమ్మ పేరుతో రెవెన్యూ రికార్డు

### అక్రమణలు ఇలా :

మండలంలోని గత ప్రభుత్వంలో గుత్తి కొత్తపేట చేట్నేపల్లి కరిడికొండ గ్రామ రెవెన్యూలో రూ.10కోట్లు విలువైన స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. కొత్తపేట రెవిన్యూ సర్వే నెంబర్ 457-ఎ చౌడమ్మ భర్త చిన్న హనుమంతు పేరుతో 70 సెంట్లు స్థలం 44వ జాతీయ రహదారికు ప్రక్కనే కలదు చౌడమ్మ చనిపోయిన విజయం తెలుసుకున్న అప్పటి వీఆర్వో ఆర్ ఐ తహశీల్దార్ వైకాపా నాయకులు రియల్ వ్యాపారస్తులు కలసి స్థానిక వైకాపా నాయకుడు సహకరంతో స్థానికంగా లేని 5 మంది ముస్లిం పేరుతో నకిలీ పత్రాలు సృష్టించి స్థలాన్ని సర్వేనెంబర్ 457-ఎ2 లో 69 సెంట్లు గా నోచనల్ నెంబర్ ఎర్పాటు చేసి వైకాపా రియల్ వ్యాపారుల పేరుతో అన్ లైన్ నమోదు చేసుకున్నారని చౌడమ్మ కుటుంబీకులు అరోపిస్తున్నారు. వాటి విలువ రూ.2కోట్లు వాటోతో పాటు అదే గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 520 లో 5ఎకరాల మిగులు భూమిని ఎటువంటి ఆధారాలు లేకున్నా అనధికారింగా



కరిడికొండ రెవెన్యూలో అక్రమణకు గురవుతున్న విలువైన ప్రభుత్వ స్థలం

గుత్తి ఆర్ యస్ కు చెందిన వ్యక్తి పేరిట రెవిన్యూ రికార్డుల ఎక్కించారు. వీటితో పాటు 431సర్వే నెంబర్ లో వైకాపా నాయకులు రెండు ఎకరాలు ప్రభుత్వ భూమిలో బినామీ పేర్లతో పట్టాలు మంజూరు చేశారు. మరో కొన్ని సర్వే నెంబర్లు వేలుగులోకి వస్తున్నాయి. గుత్తి రెవిన్యూ లోని సర్వే నెంబర్ 411.413 రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం లో రిటైర్డ్ తహసీల్దార్ సంతకాలతో అక్రమార్కులు నకిలీ పట్టాలు సృష్టించి ఏకంగా గృహ నిర్మాణాలు చేపట్టి వాటిని విక్రయాలు కొనసాగిస్తున్నారు. వాటిలో కొందరు మునిసిపల్ ఉద్యోగులు ఉండటం ఆశ్చర్యం. వీటి విలువ రూ.6 నుండి 8 కోట్లు వరకు ఉంటుందని అంచనా. అంతేకాకుండా గుత్తి రెవెన్యూ లచ్చానిపల్లి రోడ్డు నందు జగనన్న కాలనీ లో అర్హత లేని వారికి పట్టాలు ఇవ్వడమే కాకుండా 4 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు అక్రమించి అమ్మేస్తున్నా ఆధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

### భూ అక్రమణకు ప్రణాళిక సిద్ధం :

మండలంలో మిగులు భూములు, 22 ఎలో ఉన్న విలువైన భూములపై రియల్ వ్యాపారస్తులకు కన్ను పడింది. వాటిని ఎలాగైనా కాజేసేందుకు సాయంత్రం 6 గంటలు అయితే స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో చూట్టు తిరుగుతున్నారు. మండలంలోని కరిడికొండ రెవెన్యూ లో రెండు సర్వే నెంబర్ లో రూ.3కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాన్ని వైకాపా ప్రభుత్వంలో స్థానిక ప్రజాప్రతినిధులు తహశీల్దార్ కలసి గృహ నివేశన పట్టాలు డి పట్టాల ముసుగులో కొందరికి మంజూరు చేసి లక్షలు దండుకున్నారు. కాగా సంబందించిన భూమిని రెవెన్యూ రికార్డులలో ఉన్న పేర్లు తోలగించి అదే గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుని పేరు మీద నమోదు చేసేందుకు ఆధికారులు సంసిద్ధంగా ఉన్నట్లు బహిరంగ సమాచారం. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం భూ అక్రమణలపై చర్యలు చేపడుతుందా.




## ఘనంగా చంద్రబాబు నాయుడు

# 75 వ జన్మదిన వేడుకలు


### చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన తెదేపా నాయకులు

**భారీగా పాల్గొన్న నాయకులు కార్యకర్తలు**

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో చంద్రబాబునాయుడు 75 వ పుట్టినరోజు వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షిరాభిషేకం చేసిన మండల నాయకులు. భారీ కేక్ కట్ చేసి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్వీట్లు పంచి చంద్రబాబు నాయుడు వెయ్యి ఏండ్లు వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, జయ ప్రకాష్ గౌడ్, అరవకూరు ప్రసాద్, కూడేరు సర్పంచ్ మీనుగ లలితమ్మ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు 75 వ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో ముందు చూపుతో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తున్న స్వర్ణాంధ్ర సృష్టికర్తకు ఇవే మా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు కూడేరు మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులందరూ ఒకే చోట చేరి చంద్రబాబు నాయుడు జన్మదినం సంతోషంగా జరుపుకోవడం శుభ పరిణామమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, బాట వెంకటేశులు, కమ్మూరు రమేష్, అంకె ఎర్ర స్వామి, కొత్తపల్లి బొమ్మయ్య, డాక్టర్ వన్నూరప్ప, పుట్టా నరేష్, ఫర్టిలైజర్ షాప్ ఏకిల నాయుడు, బోయ నారాయణస్వామి, నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు నాగరాజు, జయపురం సంగప్ప, ఎద్దుల ఈశ్వరయ్య, మసూద్ భాషా, కొడిమి మలోబులు, జల్లిపల్లి ఈడిగ చంద్ర, గొల్ల వెంకటేశులు, అంతరంగ ఎర్రిస్వామి, బొమ్మినేని శ్రీధర్, గండి రామాంజనేయులు తో పాటు మరి కొందరు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి దాతలు విరాళం ఇవ్వాలి

**కూడేరు మేజర్ న్యూస్ :**



కూడేరు శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవాలయానికి ఫోక్స్ లైట్లను వితరణ చేసినట్లు కూడేరు సర్పంచ్ మీనుగ లలితమ్మ భర్త చిన్న ఈశ్వరయ్య ఆదివారం తెలిపారు. కూడేరు మండలంలోని అంతరగంగ గ్రామానికి వెళ్ళే రహదారిలో నూతనంగా నిర్మాణంలో ఉండే శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవాలయం కు దాతలు ముందుకొచ్చి ఆలయ నిర్మాణం నకు చేయూత ఇవ్వాలని ఆలయ పూజారి బాలు విజ్ఞప్తి చేశారు.

### దాతలు విరాళం ఇచ్చి సహకరించగలరు

శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం నిర్మాణంనకు స్థలం ఇచ్చిన దాతలు కీర్తిశేషులు వార్డు మెంబర్ మన్నల నల్లప్ప చిన్న కుమారుడు కీర్తిశేషులు ఈశ్వరయ్య (జీవా) అనే దాతలు ఆలయ నిర్మాణానికి అవసరమైన ఒక ఎకరం భూమిని కేటాయించినట్లు ఈశ్వరయ్య భార్య లక్ష్మీదేవి వివరించారు. బొమ్మదారిగుట్ట సమీపంలో అడవిలో ఆలయం ఉన్నందున చేయవలసిన అభివృద్ధి చాలా ఉందని, వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాల్సి ఉంది, ఐదు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసుకోవాలి, బోరు వేయించాలి, పంపుసెట్టు కావాలి, అంతరగంగ గ్రామానికి వెళ్లే తారు రోడ్డు కనెక్టివిటీకి దేవస్థానం నుండి రాస్తా ఏర్పాటు చేసుకోవాలి, అలాగే ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం చిన్న దేవాలయాలకు దీప ధూప నైవేద్యం పెట్టడానికి, ఆలయ నిర్వహణ, ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడానికి రూ.10,000/-లు ఇవ్వాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. పై అభివృద్ధి పనులన్నీ జరగాలంటే దాతలు ముందుకు వచ్చి తగినంత విరాళాలు ఇవ్వాలని నిర్మాణ కమిటీ సభ్యులు ఎం.ఎర్రి స్వామి, వెంకటేశులు, దేవస్థానం పూజారి ఆటో బాలు, బాట లక్ష్మీదేవి, బాట సంగప్ప (నడ్డి) మాజీ ఎంపీటీసీ సంగన్న, మన్నెల సూర్యనారాయణ తదితరులు కోరుతున్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..

**– వైసిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి బండి కిరణ్ కుమార్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి బండి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన వైఎస్ఆర్సీపీ పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అంతకుముందు పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామి రెడ్డిని కూడా ఆయన నివాసంలో బండి కిరణ్ కుమార్ కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి కిరణ్ కుమార్ మాట్లాడుతూ తనకిచ్చిన బాధ్యతను నెరవేర్చి , శక్తివంచన లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు సతీష్, శ్రీనివాసులు, రియజ్ శ్రీనివాసులనాయక్ ,కోడూరు రాము ,అహమద్ ,శివ ,కళ్యాణ్ అనీష్, కుమార్ ,హరి బాబు మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీపై హర్షం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎస్సీ ఉప వర్గీకరణను ఆమోదిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయడంపై పెద్దవడుగూరు లోని ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. వర్గీకరణ కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని, అలాగే మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలు సాధ్యానికి కృషి చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదినారాయణ, కత్తుల కొండయ్య, భూపతి రంగస్వామి, కృష్ణ నరేంద్ర నాగన్న తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధినేత, నవ్యాంధ్ర నిర్మాత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆత్మకూరు మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి... హ్యాపీ బర్త్డే చంద్రబాబు అంటు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవం, విజన్ తో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్లు హనుమప్ప చౌదరి, పలమాసి సూరి, రాష్ట్ర తెలుగు యూత్ ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,వాల్మీకి సాధికార కమిటీ గుజ్జుల ఓబులపతి, నాయి బ్రాహ్మణ ఆనంద్, పెద్ద లక్ష్మమ్మ వడ్డే సరళ, ఎస్సీ మల్లన్న, రామదాసు, అక్కులన్న, ఉమాపతి, కొండారెడ్డి ,సందీప్ చౌదరి, వెంకటేష్ నాయక్ ,ఓబులేషు, ఓబులపతి, సత్యనారాయణ, కొమ్మాలపాటి భాను ,ముట్టాల మురళీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొంక వంశీ 25వ సారి రక్తదానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా చెందిన 30సంవత్సరాల మహిళకు అత్యవసరంగా అనంతపురం నందు ప్రభుత్వ వైద్యశాల కు వెళ్లగా అక్కడి వైద్యులు రక్తం తక్కువ ఉండడం తక్షణమే అత్యంత అరుదైన ఓ పాజిటివ్ రక్తం ఎక్కించాలని తెలుపగా కుటుంబ సభ్యులు ఉమ్మడి అనంతపురం జిల్లా లో అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ రక్తనిధులలో, బయట ఎక్కడా రక్తదాత ఎవరు అందుబాటులోకి రాలేదు విషయంనుఅంబేద్కర్ రక్తదాతల ఫౌండేషన్ కమిటీ మెంబర్ నింబగల్లు కొంక వంశీతెలుపగా వారు ఆలస్యం కాకుండా హుటాహుటిన అనంతపురం రక్తనిధికి చేరుకొని రక్తదానం చేసి ఆదుకున్నారు. ఇందుకు గాను మహిళకుటుంబ సభ్యులందరూ వంశీ గారికి, అంబేద్కర్ రక్తదాతల ఫౌండేషన్ ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# జూదరుల అరెస్టు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని భీమునిపల్లి గ్రామంలో ఆదివారం పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఇక్కడ జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. వారి నుంచి రూ. 6500 నగదు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు

# మహోన్నతమైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

**– చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు – ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాల నవ యువ నాయకుడు అని, తెలుగు జాతికే కాదు యావత్ భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చే మహా నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలలో భాగంగా కదిరి రూరల్ మండ లంలోని మోటుకుపల్లి లోని ఆర్ డి టి సంస్థ ఆధ్వర్యంలో నిర్వని ర్వహిస్తున్న బుద్ధిమాంద్యం పిల్లల మధ్య ముఖ్యమంత్రి వేడుకలను జరుపు కోవడం జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట పిల్లలచే కేక ను కట్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయు డుకి కదిరి నియోజ కవర్గ ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తు న్నట్లు పేర్కొన్నారు. చంద్రబాబు 75 సంవత్సరాల సుదీర్ఘ కెరీర్ లో 48 సంవత్స రాల పాటు ప్రజా జీవితం గడుపుతున్నట్లు తెలిపారు. కొంతమంది మాలాం టి రాజకీయ నేపథ్యం లేనటువంటి వారికి రాజకీయాల్లో రాణించడానికి కృషి చేశారని ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యే కంగా వెనుకబడిన వర్గాల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు అభి నందలు తెలియ జేశారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఇంకా దశాబ్దాల పాటు తమకు పని చేసే అవకాశం దేవుడు కల్పించాలని



పేర్కొ న్నారు. రాజధాని నగరం నిర్మిస్తే బెంగళూరులోని కెంపెగౌడ విమానాశ్ర యంలో విగ్రహం పెట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దేశ చరిత్రలో అద్భుతమైన నగరాలు హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ సిటీని నిర్మించారని వచ్చే రోజుల్లో అమరావతిని ఐకానిక్ సిటీగా రూపాంతరం చెందు తుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కారక జన్ముడని కాబట్టి ఇంతటి గొప్ప కార్యా లను చేస్తున్నారని తెలిపారు. మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, బంగారు కృష్ణమూర్తి, సాలంకి హనుమంతరావు తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అందరూ కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట అంజనప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చల్లగా ఉండాలి, మన రాష్ట్రం దేశంలో వెలిగిపోవాలి చంద్ర కాంతి చల్ల దనంతో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న మీకు ఈ తెలుగు జాతి ఎప్పటికి మరవదు. మీరు నిండు నూరేళ్లు ప్రజల గుండెల్లో జీవించాలని తెలియజేశారు.

**ఎమ్మెల్యే కార్యాలయం నందు రక్తదాన శిబిరం ఏర్పాటు :** ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులందరూ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 75 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



అగళి మేజర్ న్యూస్: మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు వందలాదిమంది చేరుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవకు అంకితమై వారి జీవితం ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు దేవుడు వారికి మరింత శక్తిని ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమెష్, కన్వీనర్ కుమారస్వామి, సర్పంచ్ రంగప్ప,డాక్టర్ కృష్ణప్ప, దాసప్ప,జయన్న,శ్రీనివాస్, శివన్న,రవికుమార్ బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అయూబ్ బేగ్‌ను పరామర్శించిన వైసీపీ సమన్వయకర్త దీపిక



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఇటీవల జరిగినటువంటి వక్ఫ్ బోర్డు నిరసన ర్యాలీలో ప్రమాదవశాత్తు కర్ర తల మీద పడి, తలకు గాయమై ఆసుపత్రి నుండీ ఇంటికి చేరుకున్న 7వ వార్డు ఇంచార్జ్ అయుబేగ్ ను వారి నివాసంలో ఆదివారం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త టి యన్ దీపికమ్మ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆసిఫుల్లా, జిల్లా వాణిజ్యభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి శివశంకర్ రెడ్డి, ముదిరెడ్డిపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సాహెరాబాను, దాదు, ఇమ్రాన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నియంత్రణపై ప్రజలకు అవగాహన



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పుట్టపర్తి నగర పంచాయతీ పరిధిలోని ప్రశాంతి గ్రామ్ వద్ద అగ్ని ప్రమాదాల నియంత్రణకు ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం అగ్నిమాపక శాఖ కార్యాలయంలో మంటలు వ్యాపించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మాక్ లైవ్ చేసి చూపించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి హేమంత్ రెడ్డి మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలు నేటితో ముగిశాయి అన్నారు. గ్యాస్ సిలిండర్లు ఉంచి మంటలు వ్యాపించినప్పుడు ఏ విధంగా వాటిని ఆర్పి వేయాలన్నది సిబ్బంది కళ్ళకు కట్టినట్లు ప్రజలకు వివరించారని తెలిపారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే సమాచారం అందిస్తే తక్షణమే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎటువంటి మెలకువలు పాటించడం ద్వారా ప్రమాదాల తీవ్రత తగ్గించవచ్చు వివరించారు. ముఖ్యంగా ప్రతి మహిళ అగ్ని ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రమాదాలు జరిగినప్పుడు అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ అధికారి నాగరాజు నాయక్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర సృష్టికర్త పుట్టినరోజు వేడుకలు



**రామగిరి మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు 75వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రామగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేయడం జరిగింది. జననేతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని మన నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి రామ్మూర్తి నాయుడు రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ సుధాకర్ , మండల తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మారుతి , రామగిరి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గుర్రం శ్రీనివాసులు పూజారి చిన్న అక్కులప్ప, . ఆంజనేయులు, కంచి కుంట దుర్గప్ప, కందిబేడల సురేష్, క్రాంతి, ఆవులు ముత్యాలు, ఎస్ శ్రీరాములు నాయక్, ఎంసీ పల్లి మాజీ సర్పంచ్ ముత్యాలప్ప, మాజీ కన్వీనర్ సుబ్బరాయుడు, ఎస్సీ సెల్ పోతన్న, కుంటిమద్ది రఘురాములు, శ్రీహరిపురం జయచంద్ర నాయుడు, పేపర్ శీనా, గంగిరెడ్డి,వడ్డే నాగరాజు, అక్కులప్ప మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా చౌడేశ్వరి దేవి నెలబాన మహోత్సవం

**-ఇందిరా నగర్‌లో ఊరేగింపు ఉత్సవం**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పాత ఊరిలో వెలసిన తొగట వీర క్షత్రియ ఆరాధ్య దైవమైన చౌడేశ్వరి దేవి అమ్మవారి నెలభాన ఉత్సవం ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలతో జ్యోతుల ఉత్సవంతో గుడి చుట్టూ ప్రదర్శనాలతో అంగరంగ వైభవంగా ఆలయం ధర్మకర్త, జ్యోతి కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉగాది పండుగ పర్వదినం పురస్కరించుకొని 20 రోజుల తర్వాత నెల బోనం మహోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితేనే, అదేవిధంగా ప్రతి సంవత్సరం ఈ పూజా కార్యక్రమాలు అనంతరం స్థానిక ఇందిరానగర్ లో అమ్మవారి ఉత్సవ ప్రతిమను ఊరేగింపు మహోత్సవం నిర్వహించుకోవడం జరుగుతోందని తెలిపారు. కాలనీ వాసులు ఉదయాన్నే అమ్మవారి దేవాలయం వద్దకు చేరుకొని ఒడి బియ్యం చీర సారి సమర్పిస్తూ ప్రత్యేక పూజలు జరుపుకొని ఊరేగింపుగా తమ కాలనీలోకి చౌడేశ్వరి దేవిని ఆహ్వానిస్తూ పలు వీధులలో యువత మహిళలు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి వీధి వీధిలో ఇంటింటికి ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటూ వీధులలో వారనీరు పోసుకుంటూ మహిళలు తమ ఉత్సాహాలను తెలియజేశారు. కాలనీలో ప్రత్యేక పండగ వాతావరణం నిర్వహించుకోవడం పలువురు తమ సంతోషాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య, జ్యోతి కమిటీ సభ్యులు, ఇందిరా నగర్ కాలనీ వాసులు మహేంద్ర, జిపి నరసింహులు, శివయ్య, ఈశ్వరప్ప, వెంకటేష్, సూరి, మూర్తి, ఈన్నుు, ఈనాయత, గోపాల్, బీరే కేశవ్, మారుతి, రవిచంద్ర, క్రిష్టప్ప, అమర్నాథ్, నవీన్, వణేష్, లోకి, రాజా, నందు, సురేష్ తదితరులు కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ వేడుకలు

**-ప్రార్థన వేడుకల్లో పాల్గొన్న కౌన్సిల రేష్మ**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో ఈస్టర్ వేడుకలు పలుచోట్ల ప్రార్థన మందిరాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున క్రైస్తవులు హాజరై ప్రార్థనలు జరిపి, ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా టిడిపి కౌన్సిలర్ రేష్మ పర్వీన్ దంపతులు 27 వార్డులో సి.ఎస్.ఐ సెంట్రల్ చర్చ్ నందు ఏర్పాటు చేసిన ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రైస్తవులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రార్థన మందిరంలో ప్రార్థనలు నిర్వహించుటకు క్రైస్తవుల విన్నపం మేరకు సౌండ్ సిస్టం పరికరాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు రేష్మ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా అన్నదానం



**నార్పల,మేజర్ న్యూస్ :**శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆలం కాంప్లెక్స్ నుండి ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సర్కిల్ లో ప్రజలందరి మధ్యలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు.నార్పల లో శ్రీ సత్య సాయి అనాధాశ్రమం, కురగానిపల్లి గ్రామంలోని చెన్నకేశవ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి అలం నరసానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో, అష్ట,ఐశ్వర్యాలతో చల్లగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరు లు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన కొనుదుల రమేష్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని రవితేజ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన వివాహానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కొను దుల రమేష్ రెడ్డి హాజర య్యారు. అనంతరం వధూవరుల ను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బత్తలపల్లిలో ఘనంగా

# చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను బత్తలపల్లిలోని టీడీపీ యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం యువ నాయకులు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్న నాయకుడని ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు తాళ్లూరి సతీష్, నరిశెట్టి లక్ష్మానాయుడు, రంగా నాయుడు, నెట్టెం అశోక్, అప్ప స్వామి, మాల్యవంతం బాబు, భాస్కర్, ఓబుల నాయుడు, చిరంజీవి, వడ్డే తిరుపతయ్య, కిరణ్, నెట్టెం శ్రీనివాసులు, గోగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఉచిత జనరల్ సర్జరీ వైద్యశిబిరానికి భారీ స్పందన



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని స్పందన ఆస్పత్రిలో ఆదివారం నిర్వహించిన ఉచిత జనరల్ సర్జరీ వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ నేతాజీ లాప్రోస్కోపిక్ సర్జన్ ఆధ్వర్యంలో 24 మం దికి ఉచితంగా పరీక్షించి మందులు అందజేశారు. అదేవిధంగా షుగర్పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అనుమతి వచ్చిన వారికి పూర్తిగా ఉచిత ఆపరేషన్లు, పథకాలు లేని పేద ప్రజలకు రాయితీతో ఆపరేషన్లు నిర్వహిస్తామని స్పందన ఆస్పత్రి వ్యవస్థాపకులు డాక్టర్లు బషీర్, సోనియాలు తెలిపారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను పాలసముద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు గ్రామంలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, కేక్ కటింగ్ చేసీ, స్వీట్లు పంచుకోవటం జరిగింది. చంద్రబాబు మన రాష్ట్రంలో జన్మించడం మన ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని యావత్ తెలుగు జాతి అభివృద్ధి కి అయన యానలేని సేవలు చేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సాధికార కమిటీ సభ్యులు బెల్లలచెరువు చంద్ర, క్లస్టర్ ఇన్చార్జి మనోహర్, మండల ఉపాధ్యక్షుడు మూర్తి, డీలర్ ఇర్షద్, గంగాధర్, అంజినప్ప, అశ్వర్తానారాయణ, శ్రీరాములు, రామంజి, అశోక్, మల్లికార్జున, సుధాకర్, డా నరసింహులు, చైతన్య, అనిల్, బి.గంగాధర్ అక్లా నాయక్,గిరి, రామంజి, లింగప్ప, తిప్పన్న, హనుమంతు, అశోక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- పెనుకొండ డీఎస్పీ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతలు, రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పెనుకొండ డీఎస్పీ యూ నరసింగప్ప సూచించారు. పెనుకొండ డీఎస్పీ గా భాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా ఆదివారం గోరంట్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, అలాగే సీఐ బోయ శేఖర్ తో మండల శాంతి భద్రతలు, చోరీలు, కర్ణాటక మద్యం, ఇసుక అక్రమ రవాణా, గంజాయి, డ్రగ్స్ తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సమీక్షించారు. పెండింగ్ కేసుల పట్ల త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే రికార్డులను పరిశీలించారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



పరిగి మేజర్ న్యూస్:మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి తిలక్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న నాయకులు కార్యకర్తలు చేరుకొని కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కన్వీనర్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూఅనితర సాధ్యుడు చంద్రబాబు అంటూ వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిందునగర్‌లోనీ ప్రశాంతి వృద్ధాశ్రమం లో 80 మంది వృద్ధులకు సోమప్ప ఆధ్వర్యంలో టిఫిన్లు అందజేశారు ఈ కార్యక్రమం లో మారుతి ప్రసాద్ బాలాజీ ప్రవీణ్ రెడ్డి కాపు సెట్ల సంజీవరాయప్ప, దేవరాజు, అశ్వతప్ప, మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ, అడివన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



లేపాక్షి, మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన లేపాక్షి లోని నందమూరి తారక రామారావు విగ్రహం ఎదుట ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పెద్ద కేక్ ను కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు పంచిపెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండటంతో పాటు మరిన్ని సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడతారని ఆకాంక్షిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉన్న తేదాపా కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుతగా వారు కేకు ను కట్ చేసి, స్వీట్లను నాయకులకు పంచిపెట్టారు. అనంతరం నాయకులు పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న రోగులకు పండ్లు ,పాలు, బ్రెడ్లను పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా గుండుమల తిప్పే స్వామి మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు తరాల కోసం అహర్నిశలు కృషిచేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, హనుమంతు, శ్రీనివాసులు, సీనప్ప, నాగేంద్ర, విక్రం టైలర్ ఈశ్వర్, రమేష్ ,బలరాం, వెంకట లక్ష్మమ్మ,క్లస్టర్ ఇంచార్జిలు నాగరాజు, నాగరాజు,ప్రధాన కార్యదర్శిలు,రంగే గౌడ్ ,పుల్లయ్య, తెలుగుయువతతిమ్మరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బద్రి,హాస్పిటల్ కమిటీ మెంబర్ డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, కట్టా మున్సిపల్ మాజీ చైర్మన్ సుబ్బరాయుడు ,కిషోర్ , మార్కెట్ బాబు , గంగాధర్, నాగరాజు,రమేష్ , రవి, ఈశ్వర్ ,డీలర్లు అన్ని అనుబంధ కమిటీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు వేడుకలను మండల నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతూ దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా విజ్ఞానంలో అభివృద్ధిలో దూసుకు వెళ్తున్న ఒక విజన్ గల లీడర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. జై సిబియన్. జై కంది కుంట అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వినర్ దాదం వెంకట శివారెడ్డి, మాజీ జెడ్పిటిసి లు అబ్దుల్ ఖాదర్, నాగ భూషణ్ నాయుడు, తనకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, సర్పంచ్ హర్ష వర్ధన్ నాయుడు, జిల్లా మైనారిటీ నాయకులు బషీర్ అహ్మద్, కిరణ్, రమేష్, సతీష్, తెలుగు యువత అధ్యక్షులు గుత్త ప్రసాద్, బి. నరసిం హారెడ్డి, బావాజీ,మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఎద్దుల ఆంజనప్ప, తవలం వేణు, దేవేంద్ర గౌడ్, సీనియర్ నాయకులు కుండా వెంకట రమణ, జక్కా లక్ష్మి నారా యణ, దేవళం వేణు, యువ నాయకులు. డివి నాగార్జున, డివి సురేష్, అమర, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వర్ల భరత్ కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాన్ని విమర్శించడానికి మంత్రులు వచ్చారా?

**– వైయస్ఆర్సిపి అధికార ప్రతినిది ఆనంద రంగా రెడ్డి**



మడకశిర మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వరాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, సవితమ్మ మరియు సత్య కుమార్ యాదవ్ మడకశిర నియోజకవర్గ పర్యటన లో భాగంగా ప్రజా సమస్యలు గురించి ప్రస్తావించకుండా కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ని నిందించడానికి మాత్రమే వచ్చారని జిల్లా వైయస్సార్ సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. టీటీడీ గోశాలలో ఆవులు మృతి చెందిన విషయం టిటిడి బోర్డు మాజీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి బయట పెట్టిన తర్వాత ముఖ్యమంత్రి నుండి టీటీడీ బోర్డు అధ్యక్షులు, సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు తప్పుడు ప్రచారంగా అభివర్ణిస్తూ వాస్తవాలు దాచి పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.. టిటిడి ఉన్నత అధికారి అయిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గోశాల మేనేజర్ గోవులు చనిపోయినట్లు ధ్రువీకరిస్తూ వివరాలు వెల్లడించడంతో వాస్తవ విషయాలు బయటికి వచ్చాయన్నారు... వాస్తవాలు బహిర్గతమైన తరువాత ఆ విషయమై సమీక్షించి పారదర్శకంగా వైఫల్యాలను అరికట్టి గోవుల సంరక్షణకు తీసుకువలసిన చర్యలు గురించి కాకుండా ప్రతిపక్ష వైయస్సార్సీపి పార్టీని ఆ నాయకులను విమర్శించడానికే కాలం వెళ్లబుచ్చడం బాధాకరమన్నారు.. ఎన్నికల లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల తో పాటు పలు హామీలు అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం ఆ విషయాన్ని నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. రెవిన్యూ మంత్రి మదనపల్లి లో జరిగిన అగ్ని ప్రమాదం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి సంబంధించిన భూముల్లో విషయమై విచారణ చేస్తున్నామని . ఈ విషయాల్లో ఇప్పటికే కొండను తవ్వి ఎలుకను కూడా పట్టు కోలేక పోయిన విషయం ప్రజలకు తెలిసిందేనని ఆయన తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన సబ్ స్టేషన్ లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగినట్లు ప్రజలకు భ్రమ కల్పించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకునే చర్యలేవి తీసుకున్నట్లు మంత్రుల పర్యటనలో కనిపించలేధన్నారు.. హిందూపురం పార్లమెంట్ పరిధిలో హంద్రీ నీవా ప్రాజెక్ట్ కాలువలు వెడల్పు చేయకుండా లైనింగ్ వేయడం వలన తమ సాగునీటి అవసరాలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రజానికం తీవ్ర ఆందోళన చెందుతుంటే జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ద్వారా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడానికి ఈ పర్యటనలో హాజరైన ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తారని ఎంతో ఆశగా ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిల్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరిన వైసిపి కదిరి మండల మాజీ కన్వీనర్



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో ఆదివారం వైఎస్ఆర్సిపి కదిరి రూరల్ మండల మాజీ కన్వీనర్ ప్రకాష్ ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన ఆయనకు ఎమ్మెల్యే కందికుంట పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను ప్రకాష్ పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చెన్నకేశవులు మాజీ సర్పంచ్ చంద్ర, పీవీఆర్ గణేష్, మనోహర్, పవన్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ నాయక్ ,జయచంద్ర పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి..



రొళ్ల మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా రొళ్ల మండల పరిధి లో గల చెర్లోప ల్లి గ్రామ సమీపాన పేకాట ఆడుతున్నట్టు ఖచ్చితమైన సమాచారం మేరకు మడకశిర సర్కిల్,ఇన్స్పెక్టర్ ఎ,రాజ్ కుమార్,రొళ్ల ఎస్ఐ,వీరాంజనేయులు వారి స్టేషన్ సిబ్బందితో పాటు ఆదివారం రోజు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో దొరికిన పది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి72.880 నగదును స్వాధీనం చేసుకుని జూదరులపై కేసు నమోదు చేసినట్లు మడకశిర సీఐ రాజ్ కుమార్, తెలియజేశారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



తాడిమర్రి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రెడ్డి చావిడి దగ్గర తెదేపా మండల కన్వినర్ కుచి రాము . టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు ముంటి మడుగు హర్ష అద్వర్యంలో తెలుగు దేశం పార్టీనాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తాడి మర్రి లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమ% లో మాజి టిడిపి కన్వీనర్ రాజశేఖర్. నిడిగల్లు సర్పంచ్ భూషణ్. పిన్నదరి సర్పంచ్ విశ్వనాథ్ ఆత్మకూరు బీసీసీల్ ముసుగు శ్రీనివాసులు గణేష్ , మురళిగౌడు. భాస్కరగౌడు. పక్కి రారెడ్డి. రామ్మోహన్.పిన్నదరి మాజీ సర్పంచ్ కేశవనా రాయణ పలు గ్రామాల నుచి అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొనారు ధర్మవరం తెలుగు దేశం నాయకుడు సందా రాఘవ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది.

## దేవాలయ సంరక్షణ అందరి బాధ్యత...



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : హిందూ సంస్కృతి సంప్రదాయా లు, ఆచార వ్యవహారా లకు సజీవ సాక్ష్యం గా నిలిచే దేవాలయాల పరిరక్షణ మన అందరి బాధ్యతని, మన విశిష్ట సంస్కృతి సంప్రదాయాలు భావితరాల వారికి అందించడానికి దేవాలయాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నా యని, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం అందిం చాలని ఎంపీపీ ఆదినా రాయణ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని దొరిగల్లు గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూత నంగా చేపట్టిన శివాలయ నిర్మాణానికి సాయం అందించాలని గ్రామ పెద్దల వినతి మేరకు ఆయన తన వంతుగా రూ.10 వేలు విరాళం అందజేయగా గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ బిల్లులు తక్షణమే కూలీల ఖాతాలో జమ చేయాలి

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోనిఅప్పేచెర్ల గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉపాధీ కూలీలతో కలిసి పనులు, బిల్లులపై కూలీలతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ వడుగూరు మండల కార్యదర్శి వెంకట్రాముడు యాదవ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గత 14 వారాలుగా కూలీలకు బిల్లులు రాక పస్తులతో ఆలమటిస్తున్నారు కావున తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి అన్ని బిల్లులను తక్షణమే కూలీలు ఖాతాలో జమ చేయాలి మరియు 200 రోజులు పని దినాలు పెంచి రోజు కు కూలి 700 రూపాయలు అందించాలని సిపిఐపార్టీగా డిమాండ్ చేస్తూ కూలీలకు గంపలు ,పారలు ,గడార్లు అందించాలి పనిచేసే చోట కూలీలకు మెడికల్ కిట్లు, మంచినీరు, మజ్జిగ, అందుబాటులో ఉంచాలి. డ్రైలాండ్ హార్టికల్చర్ ద్వారా నాణ్యమైన పండ్ల మొక్కలు అందించాలి డ్రైలాండ్ హార్టికల్చర్ రైతులకు కూడా బిల్లులు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వడుగూరు సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలారంగస్వామి ,అప్పేచెర్ల సిపిఐశాఖ కార్యదర్శి నారాయణస్వామి, సూర్య బాబు, శరత్ బాబు, పెద్దన్న, రామంజి , వెంకటస్వామితదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రం బాగుపడాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం

## - వైభవంగా చంద్రబాబు గారి జన్మదిన వేడుకలు - పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన మంత్రి సవితమ్మ



**పెనుకొండ మేజర్ న్యూస్:** సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబం నుండి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువతకు, మహిళలకు, రైతులకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న విషయం తెలిసిన ఆర్థిక వేత్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవిత కొనియాడారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ టిడిపి పార్టీ కార్యాలయంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు కేక్ కట్ చేసి పంచి పెట్టారు.అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం కు పూలమాలవేసి కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పాలు పంపిణీ చేసారు .ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది అని అంటే అది ఒక చంద్రబాబు ముఖ్యమంత్రి పాలనలోనే . గత వైసిపి పాలనలో ఎన్నో అవమానాలు పడ్డారని అన్నారు. ఈ రాష్ట్రానికి మళ్ళీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తేనే ఐదు కోట్ల ప్రజలు బాగుపడతారు అన్న ఉద్దేశంతో ఆయనకి పట్టం కట్టాలని అన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి 40ఏళ్లుగా అవిశ్రాంతంగా శ్రమిస్తూ,నిత్య నూతన విధానాలతో రాష్ట్రాన్ని ఆర్థికంగా, పారిశ్రామికంగా అగ్రభాగాన నిలిపిన దార్శనికుడు అని తెలిపారు .రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, విజన్ కలిగిన నాయకుడని ప్రతి క్షణం ప్రజాక్షేమ , ప్రతి ఆలోచన అభివృద్ధి మంత్రంతో దూసుకుపోతున్న ఆయన విజన్, ఆయన ఉత్సాహం నేటి యువతకు, నేతలకు ఆదర్శ అన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధే ధ్యేయంగా అలుపెరుగని కృషి చేసిన శ్రామికుడు రాజకీయ నాయకులకు నిరంతర స్ఫూర్తి ప్రధాత అని మంత్రి సవితమ్మ తెలిపారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో రాష్ట్రం అగ్రగామి కావాలన్నదే చంద్రబాబు తపన

## - చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ కాలవ - 75 మందికి సామూహిక సీమంతాలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అన్ని రంగాల్లో మన రాష్ట్రం అగ్రగామిగా ఎదిగి ప్రపంచ ఖ్యాతి పొందాలని అనుక్షణం పరితపిస్తున్న నాయకుడు చంద్రబాబు . అలాంటి విజన్ ఉన్న నాయకుడు మరో 15 ఏళ్ళు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలు రాయదుర్గం పట్టణంలో ఆదివారం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో 75 మంది గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సొంత పుట్టినింటి వారిచ్చినట్లు కాలవ దంపతులు గర్భిణీలకు చీర, జాకెట్, పసుపు, కుంకుమ, గాజులు అందచేశారు. ఆడపడుచులకు సంపూర్ణ ఆరోగ్యన్ని ప్రసాదిస్తూ సుఖ ప్రసవం జరిగేలా ఆ భగవంతుడి ఆశీసులు అందచేయాలని దీవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 75 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు పాతికేళ్ల యువకుడిలా నిత్యం గంటల తరబడి రాష్టాభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో పని చేస్తుండటం చాలా గర్వంగా బావిస్తామన్నారు. తన పాలనలో ఐటి విప్లవం ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని ఘణనీయంగా పెంచడంతో పాటు రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచానికి తెలియచేశారన్నారు. పల్లెల్లో వ్యవసాయం చేసుకొంటున్న రైతు బిడ్డలు సైతం అగ్రదేశాల్లో అత్యున్నత స్థానాల్లో సాంకేతిక మేధావుల్లా ఉద్యోగాలు సాధించటానికి బాటలు వేశారన్నారు. నేడు సమాజ పురోభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రభాగాన ఉంచాలన్న తపనతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ శరవేగంగా ముందుకు తీసుకెళ్ళాటానికి పరితపిస్తున్నారన్నారు. అలాంటి గొప్ప నేత మరో 15 ఏళ్ల పాటు ముఖ్యమంత్రి గా ఉంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు కాలవ భరత్ , కౌన్సిలర్ ప్రశాంతి , టీడీపీ నాయకులు పురుషోత్తం, కడ్డిపుడి మహబూబ్ బాష ,జిలాన్ , ఐసీడీఎస్ సీడీపీఓ ఏఎల్ .పద్మావతి , సూపర్ వైజర్లు అంజినమ్మ , ఈశ్వరమ్మ , నాగరత్న , జ్యోతిలక్ష్మి , గర్భవతులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

## - కేక్ కటింగ్‌తో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జెసి



తాడిపత్రి మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు75వ జన్మదిన వేడుకలు పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తన నివాసంలో టిడిపి నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ జరిపి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే చంద్రబాబు బలం.. ప్రజల కోసమే ఆయన జీవితం.. నవనిర్మాణ దీక్ష దక్షుడు... అమరావతి రూపశిల్పి చంద్రబాబు' అని కొనియాడారు. రాష్ట్రంలో పూర్తిగా పేదరిక నిర్మూలన చేయాలని చంద్రబాబు పెట్టుకున్న సంకల్పం నెరవేరాలని కోరుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం రాత్రి పగలు శ్రమిస్తున్న ఆయనకి కి సంపూర్ణ ఆయుష్షును, ఆనందాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రన్న జన్మదిన వేడుకలు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పర్వాతనేని శ్రీధర్ చౌదరి , మండల కన్వీనర్ అశోక్ కుమార్, పొడరాళ్ల రవీంద్ర ఎస్. నారాయణ స్వామి, లక్ష్మి నారాయణ, కేశన్న,మాజీ ఎంపీపీ వెంకటేష్, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన చంద్రన్న జన్మదిన సంబరం




బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: నవ్యాంధ్ర నిర్మాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకల సంబరాలు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గృహంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వద్ద జన్మదిన సంబరాల్లో పాల్గొన్న ఎంపీపీ దాసరి సునీత, పశువుల హనుమంత రెడ్డి, బుల్లి నారాయణస్వామి పాల్గొన్నారు.

# రెండవ తరగతి విద్యార్థినిపై అత్యాచారయత్నం

హిందూపురం మేజర్ న్యూస్: చిలమత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల కందూరు పర్తి గ్రామంలో వెంకటరమణప్ప (80) వృద్ధుడు 8 సంవత్సరాల విద్యార్థినిపై అత్యాచార యత్నానికి పాల్పడినట్లు ఎస్ ఐ మునిర్ అహ్మద్ పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆ విద్యార్థినికి కూల్ డ్రింక్ లో మత్తు మందు కలిపి ఇచ్చి అత్యాచార యత్నానికి శనివారం సాయంత్రం పాల్పడినట్లు తెలిపారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆ విద్యార్థిని ఆదివారం వైద్య పరీక్షల నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంకటరమణప్ప పై కేసు నమోదు చేసుకుని కోర్టుకి హాజరపరిచినట్లు పోలీసులు తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# లాడ్జిలు, హోటల్లో పోలీసుల తనిఖీలు

## - ప్రతీ లాడ్జిలోను సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలు , అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రాత్రి జిల్లా వ్యాప్తంగా, పుట్టపర్తి, పెనుగొండ హిందూపురం ,కదిరి, ధర్మవరం, సబ్ డివిజన్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ ఉన్న అన్ని ప్రధానమైన పట్టణాలు మండల కేంద్రాలలో ఉన్న లాడ్జిలు , హోటల్ లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని లాడ్జీల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలులో బస చేసిన వ్యక్తుల యొక్క వివారాలను పరిశీలించి, కోత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు.అదేవిధంగా రాత్రి వేళలో బస చేసిన ప్రయాణికులను తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించడంతోపాటు నేర నియంత్రణకు శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్లో పొందపరచాలని, నిర్వహకులకు సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వరాదని, లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాకు అనుమానాస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సై సుధాకర్ యాదవ్

-మొన్న పామిడిలో రైతుకు పశుగ్రాసం నేడు రైతుకు గొర్రెలు అందజేత...

-కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడం మనందరి బాధ్యత...

ఎస్సై సుధాకర్ యాదవ్



**రామగిరి మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ మరొక్కసారి మానవత్వాన్ని చాటుకున్నారు. మొన్న పామిడిలో ఒక రైతు పశుగ్రాసం అగ్నికి ఆహుతి అయితే పది బస్తాల పశుగ్రాసాన్ని అందజేశారు అలాగే నేడు రామగిరి మండలంలోని గరిమేకల పల్లి గ్రామానికి చెందిన కురుబ జనార్దన్ అనే రైతు ఇటీవల ఒక దురదృష్టకర సంఘటన ఎదుర్కొన్నారు. ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో జనార్దన్ 11 గొర్రె పిల్లలను కోల్పోయాడు. ఈ విషయం తెలుసుకున్న రామగిరి పోలీసులు మానవతా దృక్పథంతో స్పందించారు. ఎస్సై సుధాకర్ యాదవ్ చొరవ తీసుకుని కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా గరిమెకులపల్లి మరియు దుబ్బార్లపల్లి గ్రామాలలోని తోటి రైతులతో ఈ విషయం గురించి చర్చించారు. సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సై సుధాకర్ యాదవ్ విజ్ఞప్తికి స్పందించిన దాతృత్వం కలిగిన రైతులు ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా 10 గొర్రె పిల్లలను బాధిత రైతుకు ఆదివారం ఎస్ఐ సుధాకర్ యాదవ్, రైతుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ. సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, "కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడం మనందరి బాధ్యత అని కమ్యూనిటీ పోలీసింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం కూడా ఇదేనని ఆయన తెలిపారు. మా విజ్ఞప్తి మేరకు స్పందించి బాధిత రైతుకు సహాయం అందించిన రైతుల దాతృత్వం ఎంతో గొప్పది ఈ సహాయం ద్వారా కురుభ జనార్దన్ కొంతైనా ఊరట చెందుతారని ఆశిస్తున్నామని అన్నారు. గొర్రె పిల్లలను కోల్పోయిన రైతు కురుబ జనార్దన్ మరియు ఆయన కుటుంబ సభ్యులు పోలీసులు మరియు తోటి రైతుల సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘటన సమాజంలో మానవత్వం ఇంకా నిలిచే ఉందని చాటిచెప్పింది అని పలువురు సంతోషించారు.

# కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ... గోల్డెన్ జూబ్లీ సర్వసభ్య సమావేశం

-సంఘం అధ్యక్షులు సానే రవీంద్రారెడ్డి.



**ధర్మవరం మేజర్ న్యూస్:** 80 లక్షల టర్నోవర్తో మున్సిపల్ టీచర్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పనిచేస్తుందని ఆ సంఘం అధ్యక్షులు సానే రవీంద్రారెడ్డి, కార్యదర్శి రామకృష్ణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... గోల్డెన్ జూబ్లీ సర్వ సభ్య సమావేశం స్థానిక కోట మునిసిపల్ ప్రాథమిక పాఠశాల యందు నిర్వహించడం జరిగిందని, 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సమావేశంలో వారి విషయాలను కూడా చర్చించడం జరిగిందని తెలిపారు. ఆనాడు 500 రూపాయల రుణ సౌకర్యముతో మొదలై నేడు మూడు లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పిస్తూ మునిసిపల్ టీచర్స్ కు 50 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ సంఘం అభివృద్ధికి అందరూ సహకరించారని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులందరికీ బ్యాగులను బహుమతిగా అందజేశారు. సంఘానికి అకౌంటెంట్ గా పని చేసిన పార్థసారధి ని సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు, అమానుల్లా, రాంప్రసాద్, అంజి నాయక్, సాయి గణేష్, హెడ్మాస్టర్లు రాంప్రసాద్, లక్ష్మీ నారాయణ రెడ్డి తదితర మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా కన్వీనర్ కొండయ్య, మండల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు దాదాపు ఆయన జీవితకాలం మొత్తం ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి అంకితం చేశారని అధిక సార్లు ముఖ్యమంత్రిగా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని, నిరంతరం అభివృద్ధికి బాటలు వేస్తూ రాష్ట్రం ముందంజలో ఉండేందుకు కృషి చేస్తున్న నవ్యాంధ్ర రూపకర్తని ఆయన సేవలు మరవలేనివి, 75 సంవత్సరాల చంద్రబాబు నాయుడు నవ యువకుడిలా అమరావతి నిర్మాణంలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని, ఈ సందర్భంగా ఆయన మరికొన్ని రోజులు ఇదేవిధంగా రాష్ట్రం కోసం పనిచేసే విధంగా దృఢంగా ఉండాలని నాయకులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్ర రెడ్డి, సిద్దార్థ రెడ్డి, దొనికొండ ఆనంద్, అక్రమ్ భాష, డీలర్ బాబు, చిన్నోడు, బోర్ వెల్ రవి, సుబ్బయ్య, ఐ టి డి పి పవన్, రమేష్ బాబు, బావ, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్నహోబిలంలో తేనెటీగల దాడి... 20 మందికి అస్వస్థత





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం వచ్చిన భక్తులపై తేనెటీగల దాడి చేసిన ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. బాధితుల సమాచారం మేరకు వివరాలు మండల పరిధిలోని వెలిగొండ గ్రామానికి చెందిన ఒక కుటుంబం పెన్నహోబిలం నరసింహస్వామి వారి దర్శనానికి వెళ్లారు. దర్శనానంతరం భోజనం చేస్తున్న దాదాపు 20 మందిపై తేనెటీగలు దాడి చేశాయి. కొంతమంది భక్తులు తప్పించుకునే ప్రయత్నం చేసిన వెంటపడి తేనెటీగలు కరిచినట్లు భక్తులు వాపోయారు. తేనెటీగల దాడిలో రాజశేఖర్, భాగ్యమ్మ, శ్రీలేఖ, రామాంజనేయులు, జయలక్ష్మి, రాజేశ్వరి, యుగంధర్, మల్లికార్జున, ప్రతాప్, ప్రభాస్, జనార్దన్ మరి కొంతమంది అస్వస్థతకు గురయ్యారు. బాధితులను వెంటనే 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు బాధితులకు ప్రథమ చికిత్స చేశారు.

# ధర్మవరంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్

**వినియోగదారుల సమస్యల పరిష్కారానికి వేదిక**

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ను నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక వేదిక ఈ నెల 21న (సోమవారం) ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ధర్మవరంలోని 33/11 కె.వి. మార్కెట్ యార్డ్ సబ్ స్టేషన్, బత్తలపల్లి రోడ్డులో జరగనుంది.ఈ ప్రత్యేక విద్యుత్ అదాలత్కు ఛైర్ పర్సన్గా డి. శ్రీనివాస అంజనేయ మూర్తి, రిటైర్డ్ ఎస్ఈ వ్యవహరిస్తారు. ఆర్థిక సభ్యులుగా కె. రామమోహన్ రావు , సాంకేతిక సభ్యులుగా వై.యన్. అంజనీకుమార్ , స్వతంత్ర సభ్యులుగా శ్రీమతి వై. విజయలక్ష్మి హాజరవుతారు.ధర్మవరం డివిజన్లోని ధర్మవరం టౌన్-1, ధర్మవరం టౌన్-2, ధర్మవరం రూరల్, తాడిమర్రి, బత్తలపల్లి సెక్షన్లకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ఈ అదాలత్లో తెలియజేయవచ్చు. ముఖ్యంగా విద్యుత్ సంబంధిత సమస్యలు, బిల్లుల సమస్యలు మరియు సిబ్బందితో ఇబ్బందులు వంటి వాటిని నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునే అవకాశం ఉంది. కావున, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు కోరుతున్నారు.

# తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు మన చంద్రబాబు

గుర్రం శ్రీనివాసులు...

-డీఎస్సీ నోటిఫికేషన్ పై నిరుద్యోగులు హర్షం వ్యక్తం..



**రామగిరి మేజర్ న్యూస్:** తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు, నవ్యాంధ్ర సృష్టికర్త, అపర మేధావి ప్రజల నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ నాయకుడు గుర్రం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాసులు మాట్లాడుతూ జననేత పుట్టినరోజు సందర్భంగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావడం చాలా శుభదాయకం అని నిరుద్యోగులు చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆయనకు నిరుద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుబ్బరాయుడు లింగమయ్య మనోహర్ నర్రా వెంకటేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధే ధ్యేయంగా అలుపెరుగని కృషి చేసిన శ్రామికుడు, రాజకీయ నాయకులకు నిరంతర స్ఫూర్తి ప్రదాత చంద్రబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్,జిల్లా కార్య దర్శి బీరే వేణుగోపాల్ రాయల్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, పార్లమెంట్ కార్యదర్శి షేక్ అబ్జుల్లా, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, జగదీష్ నాయక్, రాజారెడ్డి, చాకల రామచంద్ర, పులేరూ శ్రీనివాసులు, వార్డు సభ్యులు నాగరాజు, నరసింహులు, కిషోర్ రాయల్, బొబ్బిలి రామ్మోహన్, అనుమోలు హరి, తిరుపాల్, లక్ష్మీ నరసుతో పాటు గోరంట్ల మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గత సంవత్సరం మే నెల జీతం విడుదల చేయండి.



**ధర్మవరం మేజర్ న్యూస్:** 2024 మే నెలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఒప్పంద అధ్యాపకులచేత అడ్మిషన్ డ్రైవ్, తరగతుల నిర్వహణ, సప్లమెంటరీపరీక్షల విధులు, మూల్యాంకనం విధులుచేయించుకున్నారని, కానీ వేతనం మాత్రం విడుదల చేయలేదని వెంటనే వేతనం ఇవ్వాలని ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4 నెలల క్రితం మే నెలకు సంబంధించిన జిల్లాల వారిగా, కళాశాలల వారిగా వర్సన్ కూడా తీసుకున్నారన్నారు. ఇంతవరకు విద్యా సంవత్సరం ముగిసినా కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమయిన మే నెల జీతం విడుదల చేయలేదన్నారు. ఈ వేతనాలు వెంటనే ఇవ్వాలని జిల్లా ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు పెద్దన్న, రమణారెడ్డి,చాంద్ భాష, మురళీనాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ప్రవీణ్ రెడ్డి సమక్షంలో సీఎం జన్మదిన వేడుకలు

పరిగి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి గృహంలో సవితమ్మ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ వారి సహకారంతో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం(టైలరింగ్) సీఎం జన్మదిన సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ ఆదివారం నుంచి శిక్షణనిర్వహించబడుతుంది ఇందులో 140 మందికి 90రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది ఆ తరువాత వారికి మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ఉచితంగా శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు ఇవ్వడం జరుగుతుంది. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం 40ఏళ్లుగా అవిశ్రామంగా రాత్రి పగలు శ్రమిస్తున్న మా నాయకుడు నవనిర్మాణ దీక్షా దక్షుడు.. అమరావతి రూపశిల్పి ముఖ్యమంత్రి చంద్రబాబు . రాష్ట్రంలో పూర్తిగా పేదరిక నిర్మూలన చేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం. ప్రజలే చంద్రబాబు బలం.. ప్రజల కోసమే ఆయన జీవితం అలుపెరగని శ్రామికుడైన చంద్రబాబు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్ నారాయణస్వామి నాగమణి హేమ పంచాయతీ కార్యదర్శి అరుణ రాజు నారాయణరెడ్డి, నాగరాజు, జులారెడ్డి శివప్ప, మంజునాథ్, శోక్ వెంకటేష్ రెడ్డి, క్రిష్ట ఆనంద్, సతీష్, వేద రామాంజినమ్మ, సిద్ధమ్మ ఈశ్వరమ్మ, భార్గవి, శృతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజున పేదల సహాయానికి పెద్ద పీట



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆధునిక యుగం లో ఎంతో మంది ధనవంతులు, మధ్య తరగతి కుటుంబీకులు లక్షల రూపయలు ఖర్చు పెట్టు భారి సెట్టింగులు, వందల సంఖ్యలో ఆహార పదార్థాలు ఇలా ఎంతో మంది అనవసంగా ఖర్చు పెట్టి వారి యొక్క గొప్ప తనాన్ని చాటుతుంటారు. కానీ అనంతపురం కు చెందినటువంటి సుప్రియ, శ్రీకాంత్ దంపతులు ఇందుకు భినంగా అలోచించి సాయి ట్రస్ట్ ను సంప్రదించి సాయి ట్రస్ట్ సహకారంతో వారి మొదటి పెళ్లి రోజును అతి సామాన్యంగా జరుపుకొని ఆ ఖర్చుతో దాదాపు 500 మందికి వివిధ రకాల పిండి వంటలతో భోజనాన్ని వండి, వడ్డించారు భోజనంతరం అందరికి తంబులంతో కూడిన వస్త్రదనాన్ని చేసి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా సుప్రియ దంపతులు మాట్లాడుతూ తాను,తన భర్త సాఫ్ట్ వేర్ రంగం లో పనిచేస్తున్నామని తమ మొదటి వివాహ వార్షికోత్సవాన్ని భినంగా జరుపుకోవాలని అలోచించి సుప్రియ తల్లి తండ్రులు క్రిష్టం సుబ్రహ్మణ్యం దంపతులను సంప్రదించి వారి అభిప్రాయాన్ని తెలియచేసి సాయి ట్రస్ట్ సహకారంతో ఎంతో మంది పేదలకు ఒక పూట కడుపు నింపు వస్త్రదానం చేయడం ఎంతో ఆత్మ సంతృప్తిని కలిగించిందని వారు తెలిపారు. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ చాల మంది ముందుకు వచ్చి సేవ కార్యక్రమాలకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో వృద్దులకు, దివ్యంగులకు, అనాథ పిల్లలకు దాదాపు 500 మందికి నారాయణ సేవ, వస్త్రదానం నిర్వహించారు.

## రిజర్వేషన్ వర్గాలకు వైద్య విద్యను దూరం చేయవద్దు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో కొత్తగా రాజమండ్రి, అరకు ఒంగోలు, నంద్యాల, మచిలీపట్నం, పులివెందుల, ఆదోని పెనుగొండలలో ఏర్పాటైన ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కొత్త ఫీజులు విధానం ప్రకారం పెంచిన రూ .12 లక్షల రూపాయలతో రిజర్వేషన్ వర్గాలకు వైద్య విద్యను దూరం చేయవద్దని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విఎం రవిశంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నగరంలోని స్థానిక ఎన్జీవో భవనంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెడికల్ కళాశాలల్లో గత పాత ఫీజుల విధానం మేరకు పదివేల రూపాయలు మాత్రమే ఎస్సీ, ఎస్టీ ,బీసీ విద్యార్థులకు ఫీజుగా కొనసాగించి వైద్యవిద్య విధంగా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరారు. పెరిగిన కొత్త ఫీజుల విధానం రాజ్యాంగ వ్యతిరేకమని, పెరిగిన రూ. 12 లక్షల ఫీజును ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు కట్టే స్తోమత లేనందున, రాజ్యాంగం కల్పించిన సమాన హక్కు ఆర్టికల్ 14, 15, 16 ప్రకారం నెరవేరకుండా పోతోందన్నారు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టి రిజర్వేషన్ వర్గాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు, డిప్యూటీ తహాశీసిల్దార్ శంకర్, సభ్యులు సుగప్ప తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల మార్గదర్శి జస్టిస్ సచార్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీలకు మార్గదర్శిగా కీ"శే" జస్టిస్ సచార్ సేవలు చిరస్మనీయమని ముస్లిం మైనార్టీ సమాజానికి ఎనలేని సేవలు సేవలందించారని రాష్ట్ర మానవ హక్కుల వేదిక ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది ఎస్. అబ్దుల్ రసూల్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ మేవా ఆధ్వర్యంలో అనంతపురం ఏ.పి. ఎన్జీ హోమ్ లోని సమావేశ మందిరంలో జస్టిస్ రాజేందర్ సచార్ 7 వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ మేవా జిల్లా అధ్యక్షుడు షేక్షావలి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా న్యాయవాది అబ్దుల్ రసూల్, ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ఆల్ మేవా సహా అధ్యక్షులు వై.ఫక్రుద్దీన్ ఇన్సాఫ్ నాయకులు అల్లిపీరా, ఆవాజ్ నాయకులు వలి, రాష్ట్ర తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఆల్ మేవా నాయకులు అష్రఫ్ అలీ, జిలాన్, అన్వర్ హిధాయతుల్లా, మక్బూల్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా జస్టిస్ రాజేందర్ సచార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్.అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మానవ హక్కుల ఉద్యమకారుడు, జస్టిస్ రాజేంద్ర సచార్ ముస్లిం మైనార్టీల స్థితిగతులను అధ్యయనం చేసి వారి అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. మార్చి 2005 అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ నేతృత్వంలో భారతదేశంలో జీవిస్తున్న అతిపెద్ద ప్రజా సమూహం అయినటువంటి ముస్లింల ఆర్థిక మరియు సామాజిక, విద్య తదితర వెనుకబాటు తనం పై వారి స్థితి గతులను పరిశీలించి ముస్లిం సమాజ అభివృద్ధి,సంక్షేమానికి సంబంధించి అనేక అంశాలను ప్రభుత్వానికి సూచించడం జరిగింద ని అన్నారు. ప్రధానమంత్రి హై లెవెల్ కమిటీని జస్టిస్ రాజేంద్రసచార్ అధ్యక్షతన నియమించడం జరిగిందని ఈ కమిటీ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ప్రదేశాలలో పర్యటించి ముస్లింలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్నటువంటి వెనుకబాటు తనాన్ని పరిశీలించి 2006 నవంబర్ లో కమిటీ తన నివేదికను అప్పటి ప్రధానమంత్రికి అందజేయడం జరిగిందని తెలిపారు. ముస్లింల అభివృద్ధి కోసం అనేక సూచనలు సలహాలను ఆ నివేదికలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సామాజికంగా, ఆర్థికంగా విద్యాపరంగా ముస్లింలు వెనుకబడినట్లు గుర్తించి వీరిని విద్య మరియు ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలన్న ఆవశ్యకతను తెలిపారన్నారు. అలాగే అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలలో



ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యంగా ముస్లిం జనాభాలో అధికంగా ఉన్న ఆయా నియోజకవర్గాలకు ముస్లింలకే రాజకీయ సీట్లు కేటాయించాలని సిఫారసు చేయడం జరిగిందని ముస్లింల జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పాఠశాలలు, ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని సిఫారసు చేశారని తెలిపారు. అన్ని రోజ్ గార్ పథకాలలో ముస్లింలకు 15 శాతం రిజర్వేషన్లను కల్పించాలని ముఖ్యంగా ప్రధానమంత్రి 15 సూత్రాల పథకం అమలు చేయాలని ఇవేగాక అనేక అంశాల పై వందల కొలది పేజీలను జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. జస్టిస్ రాజేందర్ సచార్ గొప్ప దార్శనికుడు, మానవతా వాది అని ఆయన లేని లోటు భర్తీ చేయలేమని అబ్దుల్ రసూల్ పేర్కొన్నారు. వీరి సేవలు చరిత్రలో చిరకాలంగా నిలుస్తాయని ముస్లిం మైనార్టీ సమాజానికి జస్టిస్ రాజేందర్ సచార్ కృషి సేవలు ఎంతోస్ఫూర్తిదాయకమన్నారు. 2006 నవంబర్ 30న సచార్ నివేదిక లోక్ సభలో ప్రవేశపెట్టబడిందని ఈ నివేదికలో వక్ఫ్ ఆస్తుల గురించి కొన్ని ముఖ్యమైన సిఫారసులు చేయడం జరిగిందని వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజం యొక్క ఆర్థిక సాధారికతకు కీలకమైనవిగా గుర్తించబడినట్లు తెలిపారు. ముఖ్యంగా 2013, 20 24 లో వాక్కు చట్టంలో సవరణలు చేసినప్పుడు ఈ సిఫారసులు పూర్తిగా అమలు కాలేదని దీనికి బదులుగా స్వయం ప్రతిపత్తిని తగ్గించే దిశగా చర్యలు తీసుకోబడ్డాయని నివేదికలో పేర్కొనడం జరిగిందని తెలిపారు. సచార్ కమిటీ నివేదిక వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, సామర్థ్యం మరియు సమాజ సాధికారతకు పెంచే దిశగా ముఖ్యమైన సిఫారసులను అందించిందని తెలిపారు. అయితే దాని అమలులో ఇంకా సవాళ్లు మిగిలి ఉన్నాయని పేర్కొన్నారు. జస్టిస్ రాజేంద్ర సచార్ కమిటీ ముస్లిం మైనార్టీ సమాజానికి దిశా నిర్దేశం తో పాటు వారి బంగారు భవిష్యత్తుకు నాంది పలికే దిశగా కృషి చేసినట్లు తెలిపారు.

## రాజకీయ చాణక్యుడు సీఎం చంద్రబాబు..


ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్వర్ణాంధ్ర, నవ్యాంధ్ర రూపకర్త, భవిష్యత్తు దార్శనికుడు రాజకీయ చాణుక్యుడు, పరిపాలన దక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని, 75 ఏళ్ల వయసులోనూ యువతకు స్ఫూర్తిని స్తున్న నేత అని ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్భంగా పలురు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక బస్సు షెల్టర్ వద్ద గల స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద చంద్రబాబు చిత్రపటాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో, కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక బస్టాండ్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధా రణ రైతు కుటుంబంలో జన్మించిన చంద్రబాబు తన నమ్మిన ఆశయాల సిద్ధాంతాల కోసం, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ తన నాయ కత్వ లక్షణాలతో అవిభక్త ఆంధ్రప్రదేశ్ కు, నవ్యాంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా వెళ్లలేని సేవలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, యువతకు, మహిళలకు స్వయం ఉపాధి కల్పన కోసం ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. పాలనా దక్షునిగా ప్రజల వద్దకే పాలన అన్న నినాదంతో , జన్మభూమి వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. రాష్ట్ర రైతాంగ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర రైతులకు జీవనాడి వంటి పోలవరం నిర్మాణాన్ని, రాష్ట్ర కీర్తిని చాటేలా రాజధాని అమరావతి నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. దశాబ్దాల



క్రితమే ఐటి ప్రాముఖ్యతను గురించి ఐటీ నిర్మా ణానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన హైదరాబాద్ లో పునాదులు వేశారని, ఆ పునాదులపై లక్షలా దిమంది యువతి యువకులు నేడు ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. మహిళా స్వయం సమృద్ధి కోసం డ్వాక్రా మహిళా సంఘాల రూపకల్పన చేశార న్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పేదరిక నిర్మూలన కోసం పేదలని ధనవంతులు దత్తత తీసుకొని వెన్నుదన్నుగా నిలవడానికి బిఫోర్ వంటి పథకాన్ని చేపట్టారన్నారు, నవ్యాంధ్రప్రదేశ్ లో ఐటి, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, పలు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ప్రభాకర్, రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, రాళ్ల అనంతపురం గోపాల్ రెడ్డి, అశ్వత్థ రెడ్డి, సూర్య శేఖర్ రాజు, తుమ్మల సూరి, బాబి, నారాయణస్వామి, చికెన్ తిరుపాల్, మహబూబ్ పీరా, నరసింహ యాదవ్, ఐ టీడీపీ రాజు, హేమ లత, రవి, పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఈరలకప్ప

మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని భక్తరహల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకుడు పురుషోత్తం వివాహ వేడుకలను అదే గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీ ఎస్ ఎల్ ఈరలకప్ప హాజరయ్యారు. తమ ఆహ్వానం మన్నించి వివాహ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు కుటుంబ సభ్యులు శాలువా కప్పి, పూలమాలవేసి సన్మానించారు. అనంతరం. నూతన



వధూవరులను ఆయన ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజ్, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు అంజనప్ప నాయుడు, రామి రెడ్డి, అజంతుల్లా, గంగులప్ప, నరసింహారెడ్డి, గంగాద్రి, దండే ఆంజనేయులు ,దండే సుధాకర్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరిన్ని కాలాలపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగాలని, చంద్రబాబు తోని రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలియ జేశారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దేవుడు ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో 31వ వార్డ్ హస్నాబాద్ నందు, టీడీపీ యువ నాయకుడు సుమో శీన, ఆద్వర్యంలో రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ హాజరై కేక్ కట్ నిర్వహించి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ రాజకీయ నాయకుడు, నవ్యంధ్రప్రదేశ్ నిర్మాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరెన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాలని, ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూరుల్లా, రియాజ్, రఫీక్, జహార్ వలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపాలిటీ 13వ వార్డులో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ భారీ జనసముదాయం మధ్యన కేక్ కట్ చేసి అల్పాహారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా టీడీపీ సీనియర్ నాయకులు నాగరాజు హాజరయ్యారు. భవిష్యత్ రంగాలపై ద్రుష్టి సారించి ఏపీ అభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేయుచున్న చంద్రబాబు నాయుడు కి దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని 13వ వార్డు ప్రజలు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కోరారు. ఈ కార్యక్రమములో స్థానిక కౌన్సిలర్ సునీత వెంకటేశ్వర రెడ్డి, లింగారెడ్డి దంపతులతో పాటు భారీ ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు జన్మదిన సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు





పుట్లూరు,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శింగనమల నియోజకవర్గ పరిధిలోని పుట్లూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభించి వృద్ధులకు ఉచితంగా మందులు,బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. బిపి,షుగర్ వైద్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేసి ఉచిత మాత్రలు మెడికల్ సిబ్బంది వారు అందజేశారు. అనంతరం జన్మదిన వేడుకలను ప్రజలు, టిడిపి, కూటమి శ్రేణుల మధ్య ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు,నూరేండ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని శింగనమల నియోజకవర్గం ప్రజల తరఫున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని శ్రీ ఆత్మ రామాలయం లో సీఎం నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తుని తీర్చిదిద్దడంలో ముందు వరుసలో వుంటారని తెలియజేశారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరో పదెండ్లు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ, చెరువు ఆయకట్టు ఛైర్మేన్ బోయ సత్యనారాయణ, డీలర్లు శివ, సత్య,టిడిపి నాయకులు పెద్ద నాగముని,సీ.వెంకటేష్ ,మాసుల చంద్ర,మిట్టా పవన్ ,జడేజా, బోయ నాగరాజు,కాయల సురేష్ యాదవ్ ,మహేష్ యాదవ్ ,ఎర్రిస్వామి, బోయ విజయ్ , బాలకృష్ణ,రాజబాబు,మాసుల ప్రకాష్,వడ్డే అంజి,శంకరా,బెస్త కృష్ణమూర్తి, ఎరికలప్ప,శీనా పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి ఉత్సవాలకు సహకరించిన పతి ఒక్కరికి ధన్యవాదాలు

**– ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి**



అమడగూరు, మేజర్ న్యూస్:మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు సహకరించిన భక్తాదులకు,అన్ని రంగాల వారికి ఆదివారం ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మ వారి ఉత్సవాలు దాదాపు 15 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించామన్నారు. అమ్మవారు ఉత్సవాలు ఎంతో ప్రశాంతంగా నిర్వహించడంలో అందరూ సమిష్టిగా కృషి చేశారన్నారు. జ్యోతి ఉత్సవాలకు హాజరైన అశేష జనవాహినికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్ లైట్లు,తదితర మౌలిక సదుపాయాలు కల్పించమన్నారు. ఈ ఏడాది అమ్మవారి జ్యోతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయ న్నారు. అమ్మవారి జ్యోతి ఉత్సవాలకు ప్రత్యేకంగా విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ సిబ్బందికి, ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి,పారిశుధ్య పనులు చేసిన పంచాయతీరాజ్ సిబ్బందికి, పారిశుద్ధ కార్మికులకు, ఆలయ కమిటీ సభ్యులకు, భక్తులు మండల ప్రజలతోపాటు,సత్య సాయి జిల్లా, అనంతపురం,కడప , రాయలసీమ, కర్ణాటక, తమిళనాడు, కేరళ భక్తు లకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామస్థాయిలో వైస్సార్సీపీని బలోపేతం చేద్దాం

**– నియోజకవర్గ సమన్వయకర్త ఈర లక్కప్ప**



మడకశిర, మేజర్ న్యూస్ : గ్రామస్థాయి నుండి వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం చేయాలని నాయకులకు వైఎస్ఆర్సిపి నియోజక వర్గ సమన్వయకర్త ఈరలకప్ప సూచించారు. మండల పరిధిలోని చత్రం పంచాయతీ ఈచలేడ్డి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులతో ఆదివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి పార్టీకి సంబంధించిన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామస్థాయి నుంచి పార్టీని బలపేతం చేసేది కార్యకర్తలేనని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కష్టపడి పార్టీని బలోపేతం చేసి, రాబోవు ఎన్నికలలో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మరొక్కసారి ముఖ్యమంత్రి గా చేసుకుందాం అని ఆయన నాయకులకు సూచించారు. అనంతరం స్థానిక నాయకులు ఈరలక్కప్ప కు శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజు, స్థానిక సర్పంచ్ తిప్పన్న, మంజునాథ్ సికిందర్, హనుమంతరాయప్ప, గంగాధర్, అశ్వత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



తనకల్లు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో ఆదివారం మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మహిళా కన్వీనర్ సరోజమ్మ, శోభారాణి, రమణమ్మ, పీ.జీ మల్లికార్జున, అరటికాయల రవి, కుంచె నాగేంద్ర ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, పబ్బతి నాగేంద్ర ప్రసాద్, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, దేగానివారి పల్లి శంకర్ నాయుడు, గుడిపల్లి రెడ్డప్ప రెడ్డి,రెడ్డి ఖాన్, మా భాష, దస్తగిరి, ఫకీర్ సాబ్, చంద్రప్ప, రమణ, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

## రాచానుపల్లి పంచాయతీలో..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నవ్యాంధ్ర అభివృద్ధి ప్రధాత , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఆదివారం అనంతపురం రూరల్ మండలం రాచాను పల్లి పంచాయతీ సిండికేట్ నగర్ గ్రామ టిడిపి కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పక అమలు చేస్తారని తెలిపారు.